ఆంధ్రపత్రిక

Regd. No. M 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 50 : సంచిక 257

★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

ఆంధ్ర సచిత్ర వారపత్రిక క్రొత్త మార్పులు ఎన్నో గమనించారా మీ కుటుంబంలో!! చదువండి. విశేషాలు తెలుసుకోండి

3014-26





అమెరికా విదేశీ సహాయంలో కోత దాదాపు పూర్తిగా రద్దు

క్రిందిసభ నిర్ణయాలకు సెనెట్ తిరస్కృతి

వాషింగ్టన్, డిసెంబరు 20:

1963-64 విదేశీ సహాయం పద్దులో దిగువసభ పెట్టిన అన్ని కోతలను దాదాపుగా పునరుద్ధరించి అమెరికా సెనెట్ అధ్యక్షుడు శ్రీ జాన్‌సన్ ప్రతిష్ఠను కాపాడగల్గింది.

ఈ సంవత్సరంలో జరగవలసిన విదేశీ సహాయ కార్యక్రమాలకు సెనెట్ నిన్నటి సమావేశంలో 3,272,500,000 డాలర్లు (116 కోట్ల 80 లక్షల పౌండు స్టెర్లింగులు మంజూరు చేసింది. ఆగ్నేయ ఆసియాదేశాలకు జరగవలసివున్న సహాయంలో 800 లక్షల డాలర్లు కోతపెట్టాలని సెనెటర్ వైన్‌మోర్స్ తెచ్చిన సవరణను తిరస్కరించింది.

రష్యాకు గోధుమ ఎగుమతులు జరక్కుండా క్రింది సభ విధించిన ఆంక్షను తొలగించింది.

గత శనివారంనాడు జరిగిన సమావేశంలో క్రింది సభ విదేశీసహాయ కార్యక్రమాలకు 2,801,700,000 డాలర్లు మాత్రమే అమోదించింది.

ఇప్పుడు ఈ రెండు సభల మధ్య వున్న తేడాను ఉభయసభల ప్రతినిధులలో ఏర్పడిన సంఘంలో తేలు కోవడం జరుగుతుంది.

అమెరికా చేస్తున్న ఈ విదేశీసహాయంలో సైనిక కూటముల దేశాలకు ఇస్తున్న ఆర్థిక సహాయాన్ని 3800 లక్షల నుంచి 3000 లక్షల డాలర్లకు తగ్గించాలని సెనెటర్‌మోర్స్ కోరారు. చైనా రష్యా సరిహద్దుల్లోవున్న దేశాలు తమ సైన్యాలను బలపరుచుకునేందుకు వీలుగా అమెరికా ఈ సహాయం చేస్తున్నది.

"ఫిలిప్పీన్స్, దక్షిణ కొరియా, మొదలైన దేశాలను ఈ విధంగా ఇస్తున్న సహాయం పట్టి దుబారా అయిపోతోంది." అని ఆయన అన్నారు.

సెనెటర్ మోర్స్ సవరణను సెనెట్ 54-28 ఓట్లతో తిరస్కరించింది.

ఇళ్లు, ఎద్దుబండ్లు, సైకిళ్లపైనన్ను

గ్రామపంచాయతీ నిధుల వృద్ధికి సంతానంబృందం సిఫార్సులు

ఏవిధమైన మినహాయింపులు ఇవ్వరాదని సూచన

లోటస్, డిసెంబరు 20:

మినహాయింపు అంటూ ఇవ్వకుండా ఇండ్లపన్ను, వృత్తిపన్ను, శకటాలపన్ను అన్ని రాష్ట్రాలూ విధించాలని భారత ప్రభుత్వం నియమించిన పంచాయతీ రాజ్యనిధుల స్థితిగతులు పరిశీలనా బృందం సిఫార్సుచేసింది. దేశంలో పంచాయతీలు నిధులు పెరగడానికి వీలుగా ఇంకా ఈక్రింది సిఫార్సులు చేసింది.

అన్ని రాష్ట్రాలలో ఇండ్లపన్ను విధించాలి. మినహాయింపులుండకూడదు. పాలీనా విధింపుకు ఈ దిగువ ప్రతిపదికను గుర్తించాలి.

స్థిరాస్తి విలువ రు 250 లంతకులోపు ఉంటే కనీసం 25 న. పై; గరిష్ఠ విధింపు ఒక రూపాయి. ఆ మొత్తం మించి రు 500 వరకు అయితే అర్ధరూపాయి నుంచి రెండు రూపాయిలవరకు, రు 501 నుంచి రు 1000 వరకు అయితే రూపాయినుంచి ఐదు రూపాయిల వరకు, వేయి మించి ప్రతి రు 500 లకు లేదా అందులో భాగానికి కనీస గరిష్ఠ రేట్లలో హెచ్చింపు 50 న. పై. మొదలుకొని రు. 2–50 వరకు వుండాలి.

వృత్తి పన్ను విధించాలి. అయితే ఆ గ్రామంలో ఏడాదిలో 60 రోజులకు తక్కువగా పనిచేసినవారికి, ఉద్యోగులకు ఇది వర్తించదు. చేతివృత్తుల వారు, ఉద్యోగులు, వ్యాపార సంస్థలు అందరిపైనా ఈ పన్ను విధించాలి.

"మూడవ వాహనాలపన్ను, సైకిళ్లతో సహా అన్నిటిపైనా దీనిని విధించాలి. కనీస రేట్లు ఏడాదికి రు 2 వుండాలి. సైకిళ్లకు కనీసం రు. 2, గరిష్ఠరేటు రు 4; ఎద్దుబండ్లకు కనీస గరిష్ఠరేట్లు రు 2 నుంచి రు 10 వరకు విధించవచ్చు."

"వ్యక్తులకు చెందని దిగువ అస్తులను పంచాయతీలు ఆధీనం చేయాలి: భూములు, చెట్లు, కొలనులు వాటిలో చేపలు పట్టే హక్కులు, రిజర్వు కాని అడవులు, చత్రాలు ఇతర భవనాలు."

"స్టాంపు డ్యూటీపై సర్చార్జి మరో ఆదాయం. సైగా బ్రతేలపై, అవులపై, ఇంకా పాలు ఇచ్చే అన్నిరకాల పశువులపై పన్నువిధిస్తే మంచి ఆదాయం వస్తుంది."

ఈ బృందానికి అధ్యక్షులు శ్రీకె. సంతానం. 1962 అక్టోబరు నుంచి 1963 జూన్ వరకు దేశమంతా పర్యటించింది.

పాక్ విమానాలచే భారత అంతరిక్షం అతిక్రమణ

అధిక్షేపణ తెలుపవలసిందిగా భారత హైకమిషనర్‌కు ఆదేశం: చవాన్ వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 20:

డిసెంబర్ 1, 2 తేదీలు రెండు రోజుల్లో పాకిస్తాన్‌నుండి గుర్తు తెలియని జంటఇంజన్‌ల విమానం ఒకటి త్రిపురదాష్ట్రంలోనికి ప్రవేశించి కాసేపు భారత అంతరిక్ష సరిహద్దుప్రాంతంలో విహరించిందని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు లోక్‌సభలో వెల్లడి చేశారు.

శ్రీ జి. జి. స్వెల్ ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికితెస్తూ అడిగిన ప్రశ్నకు సమాధానంగా అయన డిసెంబరు 1 వ తేదీన పాక్‌విమానం ఉదయం 7 గం. 20 ని. లకు భారతప్రాంతంలోనికి వచ్చిందనీ, రెండవ రోజున సాయంత్రం 4½ గంటలకు వచ్చిందని చెప్పారు.

పాక్ విమానాలు భారత అంతరిక్షసరిహద్దును సరా అతిక్రమిస్తున్న విషయమై ఆక్షేపణ తెలియజేయవలసిందిగా పాకిస్తాన్‌లోని భారత హైకమిషనర్‌కు ఆదేశించామని శ్రీ చవాన్ చెప్పారు. ఇటువంటి సంఘటనలు ఇకముందు జరుగకుండా సత్వరం చర్యలను తీసుకోవాలని పాక్ ప్రభుత్వాన్ని కోరవలసిందిగా కూడా ఆదేశించామని చెప్పారు.

త్రిపురమీదుగా పాక్‌విమానాలు విహరించటం మామూలు విషయంగా మారినందున పాక్ విమానాలను ఎందుకు కాల్చివేయరాదని శ్రీ స్వెల్ అడిగారు.

ఇటీవలి అతిక్రమణలను గురించి జిల్లా పోలీసు అధికారులు అ సంఘటనలు జరిగిన నాలుగైదు రోజులకు ప్రభుత్వానికి తెలియజేశారని, అందువల్ల వాటిని కాల్చివేసే సమస్యే లేదని ఆయన చెప్పారు.

సమాచారశాఖ అభివృద్ధి

హైదరాబాద్, డిసెంబర్ 20: సమాచార, ప్రజాసంబంధాలశాఖ ప్రజలకు ఉపయోగకరముగా రూపొందించుటకు కృషిచేస్తామని కొత్తగా సమాచారశాఖను స్వీకరించిన ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు చెప్పారు.

శాంతిభద్రతలు చేస్తుంది తెలుసుకొని, పత్రికాప్రతినిధులతో సంప్రదించి అభివృద్ధి చేయుటకు కృషి చేయుగలమని అన్నారు. పత్రికాప్రతినిధుల సహకారమును ఆర్థించారు.

తెలంగాణాలో మద్యనిషేధం

వినోబాభావే సందేశం

("ప్రతికే" సౌజన్యం)

హైదరాబాదు, డిసెంబరు 20:

తెలంగాణాను మద్యనిషేధ ప్రాంతంగా ప్రకటించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించుకుంటే అది డిసెంబరు 21, 22 తేదీలలో హైదరాబాదులో జరుగనున్న అఖిలభారత మద్యనిషేధ కార్యకర్తల సమావేశానికి శుభశకునం కాగలదని ఆచార్య వినోబాభావే సమావేశానికి పంపిన సందేశంలో పేర్కొన్నారు.

అఖిలభారత మద్యనిషేధ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ రూపే దాదాజీ సమావేశ ఏర్పాట్లను గురించి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక ప్రాంతంలో మద్యనిషేధం అమలుపరచటం, వేరొకచోట మద్యనిషేధం లేకపరచటం అనుచితమన్నారు.

సమావేశానికి మాజీ కేంద్రమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ అధ్యక్షత వహిస్తారు. ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి ప్రారంభోత్సవం జరుపుతారు. భారత్‌లోని వివిధ ప్రాంతాలనుండి సుమారు 1000 మంది ప్రతినిధులు సమావేశానికి హాజరవుతారు. సభకు హాజరయ్యే ప్రముఖులలో ప్రణాళికా సంఘ సభ్యులు శ్రీ శ్రీమన్నారాయణ్, కేంద్ర మద్యనిషేధ సంఘాధ్యక్షుడు శ్రీ హజర్నవీస్, ఎక్సైజ్‌శాఖలను నిర్వహిస్తున్న 5 రాష్ట్ర మంత్రులు హాజరవుతారని అనుకుంటున్నారు.

సమావేశానికి శుభాకాంక్షలను పంపినవారిలో రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, ఉపరాష్ట్రపతి శ్రీ జాకీర్ హుస్సేన్, శ్రీ సి. రాజగోపాలాచారి ప్రభృతులు ఉన్నారు.

గోవాలో ప్రజాప్రభుత్వం ఏర్పాటు

రాజ్‌నివాస్‌లో ముగ్గురు మంత్రుల ప్రమాణస్వీకారం

పాంజిం, డిసెంబరు 20:

గోవా, డయ్యూ, డామన్ కేంద్రపాలిత ప్రాంతంలో నేడు ప్రథమ ప్రజా మంత్రివర్గం ప్రమాణస్వీకారం చేసింది.

లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ ముల్కీ రాజ్ నవరేర్ మంత్రులచేత రాజనివాస్‌లో ప్రమాణస్వీకారం చేయించారు.

ఈ మంత్రివర్గాన్ని మహారాష్ట్రవాది గోమంతక్‌పార్టీవారు ఏర్పాటుచేశారు. శాసనసభలోని 30 స్థానాలలోను వీరు 14 స్థానాలను గెల్చుకొన్నారు. మరో ఇద్దరు స్వతంత్రులు వీరిని బలపరుస్తున్నారు.

శ్రీ దయానంద్ బండోడ్కర్ ముఖ్యమంత్రి. ఈయన కాక ఈ మంత్రివర్గంలో ఇద్దరు మంత్రులు వున్నారు. వారు శ్రీయుతులు విట్ఠల్ సుబాయకర్తా; టోనీ ఫెర్నాండీజీలు.

శ్రీ బండోడ్కర్ ఎన్నికలకు నిలబడలేదు. శాసనసభలో ఆయన సభ్యుడుకాదు. ఆయినా మహారాష్ట్రవాది గోమంతక్‌పార్టీ ఆయన్ను ఏకగ్రీవంగా పార్టీనాయకుడుగా ఎన్నుకొన్నది.

మరో ఆరునెలలోగా ఆయన శాసనసభకు ఎన్నిక కావడానికి ప్రయత్నించేస్తారు.

మంత్రుల ప్రమాణస్వీకారోత్సవాన్ని ఉపరాష్ట్రపతి డా. జకీర్ హుసేన్ ప్రారంభించారు. ఈ ప్రారంభోపన్యాసంలో ఆయన ఇట్లా అన్నారు. గోవా ప్రాంతంలో ఎన్నికలు బాగా జరిగాయి. ఈ ప్రాంతం విముక్తి తొమ్మిదవ రెండు సంవత్సరాలలోగా ప్రజాప్రతినిధులకు కేంద్రప్రభుత్వం పరిపాలనాధికారాలు అప్పగించడం గమనించతగిన విషయం. ఈ ప్రాంతానికి విముక్తి లభించగానే కేంద్రం అక్కడ అభివృద్ధి సాధనకు పూనుకుంటే, తృతీయప్రణాళికలోపల 1962-63 లో 76 లక్షలు, 1963-64 లో 252 లక్షల రూపాయలు చేయి పెట్టింది. 1964-65 కార్యక్రమాలకు 761 లక్షల 53 వేలు కేటాయించింది. ముందుగూడా ఈ ప్రాంతం అభివృద్ధికి కేంద్రం ఇట్లాగే సహాయంచేస్తుంది. ఈ అభివృద్ధిసాధనకు గోవా ప్రజాప్రతినిధులు గట్టిగా కృషిచేస్తారనే విశ్వసిస్తున్నాను."

గోవా ముఖ్యమంత్రి శ్రీ బండోడ్కర్ వయస్సు 52 సంవత్సరాలు. ఆయన గనులు చాలా వున్నాయి. మంచి వితరణశీలి. ఆయనకు ఇంగ్లీషు, మరాఠి, హిందీ, పోర్చుగీసు భాషలు వస్తాయి. 1942 "క్విట్ ఇండియా" ఉద్యమంలో చాలా మద్దతు ఇచ్చారు. పోర్చుగల్‌తో పోరాటంలో అజ్ఞాత వీరులకు, వారి కుటుంబాలకు ఆయన చేసిన సహాయం అపరిమితమైంది. 1956 మే 30 వ తేదీన పోర్చుగీసు అధికారులు శ్రీ బండోడ్కర్‌ను అరెస్టు చేశారు. అయితే ఆయనమీద కేసు నిలవకపోవడంచేత రెండు నెలల పై చిలుకు ఖైదులోవున్న తర్వాత వదిలిపెట్టారు.

ఆంధ్రప్రదేశ్‌లో తృతీయ ప్రణాళిక అమలు

అనుకున్న ప్రకారం పూర్తికాగలదని ముఖ్యమంత్రి విశ్వాసం

మద్రాసు, డిసెంబరు 20:

ధనము సమకూర్చుకోగలిగితే రు. 305 కోట్ల తృతీయ ప్రణాళిక అనుకున్న ప్రకారము పూర్తి కాగలదని, ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు ఇక్కడ అన్నారు. ప్రణాళిక నాల్గవ సంవత్సరమునకు రు. 72 కోట్లు కేటాయించినట్లు తెలియజేశారు.

చిత్తూరుజిల్లా పర్యటనమండి హైదరాబాద్ వెడుతూ శ్రీ సంజీవరెడ్డి నేడు ఇక్కడ కొంతసేపు ఆగి పాదుంత్రము బయలుదేరి హైదరాబాద్ వెళ్లారు.

"ప్రణాళిక అమలును మనము జరపడమూ జరపకపోవటంలోనిది మొత్తముగా రు 19 కోట్లవరకు కొనసాగించిన. దీనిని పెట్టుబడిపెట్టుటకు వనరులను సమకూర్చుకోవటం ద్వారాను, పన్నులద్వారా అదనముగా సంపాదించడం వలన మొత్తము తాపోతుదుమించి అదనపు పేదు బడిపెట్టుట సుముఖ్యముగా అభిప్రాయపడ్డారు.

ఏవిధమైనా కేంద్రము సహాయం, స్వయం కృషి ఫలితముగా రు 305 కోట్ల తృతీయ ప్రణాళిక పూర్తికాగలదు నా నమ్మకము" అని ముఖ్యమంత్రి చెప్పారు.

"అయితే ప్రణాళికలోపల ఇన్ని కోట్లు ఖర్చు పెట్టుటన్నా ప్రజలలో ఆసక్తి కనిపిస్తోంది. దానికి కారణము తెలుసు కొనుట అవసరము; మనము ఖర్చుపెట్టుచున్న ధనము అంతా ఏమార్గములద్వారా ఎందుకు ఖర్చుపెడుతున్నదీ? అనేది గమనించాలి. అందువలన సాధారణ పరిపాలనాశాఖమాత్రము ఖర్చుపెట్టుటకు మాత్రమే ఖర్చుపెట్టుచున్నారు. శాంతి భద్రతల పరిపాలనాశాఖ ప్రణాళిక కార్యక్రమాలు ఎట్లా అమలు జరుగుచున్నదీ ప్రభుత్వము వనరులు సమకూర్చుటలోనూ ప్రణాళిక కార్యక్రమాలు ఎట్లా అమలు జరుగుచున్నదీ ప్రభుత్వము సహకారమునుబట్టి

* వర్గ ప్రకటనలు *

ఆంధ్రా యూనివర్శిటీ, వాల్తేరు
No. AA2/2438/63/11-12-63
టెండరు నోటీసు

ఆంధ్రా యూనివర్శిటీ ఇంజనీరింగు కాలేజీ ప్రధాన కట్టడముగుకు ఏడవ బాయిలరు కెమిస్ట్రీ విభాగము తాళపు పనిని నిర్మించుటకు సీలుచేసిన టెండర్లను రిజిస్ట్రారు, ఆంధ్ర యూనివర్శిటీ, వాల్తేరు వారికే తేది 31-12-63 తేదీ సాయి 4 గంటల వరకు అందుకొనబడును.

షెడ్యూల్సు, స్పెసిఫికేషనులు కావలసినవారు రిజిస్ట్రారు వారికి దరఖాస్తుచేసి, వాని ఖరీదు రూ. 4/-చెల్లించి పొందవచ్చును.

(ఎ. ఎస్. సీతారామయ్య)
అసిస్టెంట్ రిజిస్ట్రారు (అకౌంట్స్),
యూనివర్శిటీ ఆఫీసు, వాల్తేరు.

ఆంధ్రా యూనివర్శిటీ, వాల్తేరు.
No. AA1/6324/63/16-12-63
టెండరు నోటీసు

ఆంధ్రా యూనివర్శిటీ, ఇంజనీరింగు కాలేజి. కెమిస్ట్రీ విభాగమునకు గ్యాస్, వాటర్ సప్లయి లైన్స్ మేర్పాటుచేయుటకు సీలుచేసిన టెండర్లను రిజిస్ట్రారు, ఆంధ్ర యూనివర్శిటీ, వాల్తేరు వారికే తేది 4-1-64 సాయి 4 గంటలవరకు అందుకొనబడును.

షెడ్యూల్సు మరియు స్పెసిఫికేషనులు కావలసినవారు వాటి ఖరీదు రెండు రూపాయలు బుక్కొక్కదానికి రు. 4/- వంతున చెల్లించి, రిజిస్ట్రారుకు దరఖాస్తు చేసికొనవచ్చును.

(ఎ. ఎస్. సీతారామయ్య)
అసిస్టెంటు రిజిస్ట్రారు (అకౌంట్స్),
యూనివర్శిటీ ఆఫీసు, వాల్తేరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఈ దిగువ కనుబరచిన గవర్నమెంటు లస్సు (రులకు 1-4-64 తేదినుండి 31-3-65 తేదీవరకు కావలసిన ఆహారపదార్థములు పగ్గెరా వస్తువులు సప్లయిచేయుటకు సీలుచేసిన టెండర్లు డూప్లికేటులో గవర్నమెంటు హెడ్ క్వార్టర్సు అనుమతి, అనంతరము పరిసు అనుమతి పొందవూరు. సి. డి. అనుమతులకు అనంతరము డిస్ట్రిక్టు మెడికల్ ఆఫీసరుగారి చేతను, తక్కిన తాలూకా అనుమతులకు ఆయా మెడికల్ ఆఫీసరుగార్లచేతను, 6-1-64 వ తేదీ మధ్యాహ్నము 2 గంటలవరకు స్వీకరింపబడును.

1. గవర్నమెంటు హెడ్ క్వార్టర్సు అనుమతి అనంతపురము.
2. గవర్నమెంటు పోలీసు అనుమతి ,,
3. గవర్నమెంటు సి. డి. అనుమతి, పాలవూరు అనంతపురము.
4. గవర్నమెంటు తాలూకా అనుమతి హిందూపురము.
5. ,, ,, కదిరి.
6. ,, ,, గుత్తి.
7. ,, ,, వెనుకొండ.
8. ,, ,, ధర్మవరము.
9. ,, ,, రాయదుర్గము.
10. ,, ,, కల్యాణదుర్గము.
11. ,, ,, ఉరవకొండ.
12. ,, ,, తాడిపత్రి.
13. ,, ,, మడకసిర.

టెండరు పెట్టదలచుకొన్నవారు, టెండరు ఫారములు పెట్టు ఒకటికి రు. 5/- (అదురూపాయి)ల వంతున గవర్నమెంటు (బ్రాంచిలోగాని లేక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (బ్రాంచి)లో గాని లేక రిజర్వుబ్యాంకులోగాని చలానాద్వారా "XXIII మెడికల్ మిసిలేనియస్" కాతాకు జమకట్టి, టెండరు ఫారములు, టెండరు షరతులు కాపీలు, షెడ్యూలు కాగితములు ఆయా ఆఫీసులలో పనిచేయు కాలములో పెట్టుకు న. పైనలు అమ్మకపునిమిత్తము పగుగా చెల్లించి పొందవచ్చు. మొత్తము ఎనిమిది గ్రూపుల వస్తువులకు బుక్కొక్క గ్రూపుకు వేర్వేరు ఫారములందు వేర్వేరు డిపాజిట్లతో టెండరు దాఖలుచేయాలి.

1-10-63 వ తేదీనగాని ఆతరువాతగాని తహసీల్దారుగారిచే నంతరముచేయబడిన సాల్వెన్సీ సర్టిఫికేట్టు టెండరులకు జతపరచాలి.

మొదటి గ్రూపు వస్తువులకు మాత్రము టెండరు పెట్టదలచుకొన్నవారు 10,000 (పదివేలు) మిగతా రెండునుండి ఎనిమిదవ గ్రూపు వస్తువులకు మాత్రము టెండరు పెట్టదలచుకొన్నవారు రు. 5,000/-(ఐదు వేలు) మొత్తము ఎనిమిది గ్రూపు వస్తువులకు టెండరు పెట్టదలచుకొన్నవారు 15,000 (పదునైదువేలు) తక్కువగాకుండా సాల్వెంటు గా నుండవలెను. ఈనిబంధన ముప్పదికిలోపుగా కడకలుగల చిన్న అనువత్రులు అనంతపురము పోలీసు అనువత్రి, గవర్నమెంటు తాలూకా అనువత్రి కల్యాణదుర్గము, ధర్మవరము, వెనుకొండ, తాడిపత్రి, మడకసిర, ఉరవకొండల విషయములో సవరించబడును.

ఇన్ కంటాక్టు, సేల్సుటాక్సు సర్టిఫికేట్లను టెండరులో జతపరచవలెను.

(సం) ఎం. పి. శర్మ,
డిస్ట్రిక్టు మెడికల్ ఆఫీసర్,
అనంతపురము.

విశాఖపట్నం పోర్టు

పీర్ హెడింగ్ ప్లాంటునకు 3 నంబర్ల ఎలెక్ట్రికల్ సబ్ స్టేషన్ కట్టు పనికై అనుభవముగలకంట్రాక్టర్లవద్ద నుండి నిర్ణీత ఫారములో సీలుచేసినటెండర్లను 1964 జనవరి తేదీ 10 శుక్రవారం మా॥ 12 గంటల వరకు చేపడుట్లు చీఫ్ ఇంజినీర్, విశాఖపట్నం పోర్టువారిచే కోరబడుచున్నవి. టెండర్లను అదేరోజు మా॥ 12-30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున టెండరు కమిటీ వారిచే తెరువబడును.

టెండరుఫారములు మరియు స్పెసిఫికేషనులు పగ్గెరా కావలసినవారు టెండరు ఒక్కొక్కదానికి పెట్టు ఒకటికి రు. 2/-(రెండు రూపాయలు మాత్రం) వంతున చీఫ్ అకౌంటెంటు (పోర్టు) వారికి ఆఫీసువద్దచేయు దినములో ఏనైనా రోజుల్లో చెల్లించి, పొందినరీదును చీఫ్ ఇంజినీరు, విశాఖపట్నం పోర్టువారికి దరఖాస్తులోపాటు జతపరచి వంపి పొందవచ్చును.

టెండర్లు పెట్టదలచినవారు, తాముగడచిన మూడుసంవత్సరాలలో రు.1,10,000/-లకు తక్కువగాని విలువగల పనులు చేసినట్టి నిర్మాణములు దాఖలుపరచగా, అట్టి నిర్మాణములను, టెండరు ఫారములను కోరేదరఖాస్తులను జతపరచి పంపవలెను. లేదువుడెషను టెండరు ఫారములు జారీచేయబడవు.

టెండరు ఫారములు పగ్గెరా పోస్టుద్వారా కావలసినవారు ఒక్కొక్క పెట్టుకు రు. 2/-(రెండు రూపాయలు మాత్రం) స్టాంపింగు మరియు పోస్టు ఖర్చులకుగాను అదనముగా చెల్లించవలెను.

ఎస్టిమేటు మొత్తం: రు. 1,10,000

చీఫ్ ఇంజనీర్.

తెలుగులో కొత్త కాటేజీ ఇండస్ట్రీస్ పుస్తకం

దీనిలో వివిధ చిన్న తరహా లాభసాటి పరిశ్రమలు వివరించబడ్డవి. 854 పేజీలు. రు. 13/- ఇంగ్లీషులో రు. 12-50 పోస్టేజి రు. 1-61

COTTAGE INDUSTRY (AN-20)
P.B. 1262, Jumna Road, Delhi.

ఆగ్నేయ రైల్వే

ఎంప్లాయ్‌మెంటు నోటీసుకు సవరణ

(I) (బెయిసీ ఛార్జ్‌మెన్ (మెక్) మరియు (II) (బెయిసీ ఛార్జ్‌మెన్ (ఎలెక్ట్రికల్) కాటగిరీల ఉద్యోగులకు రిక్రూట్‌మెంటు నిమిత్తము ఈ పత్రికలో యిచ్చిన ఎంప్లాయ్‌మెంటు నోటీసుకు క్రింద తెలిపిన సవరణలు చేయబడినవి.

1. అయిటం (I) మరియు (II) ఎదురూ తెలిపిన ఉద్యోగము కాటగిరీలను పరుగున (బెయిసీ ఛార్జ్‌మెన్ (డీజెల్‌మెక్) మరియు (బెయిసీ ఛార్జ్‌మెన్ (డీజెల్ ఎలెక్ట్రికల్) అని చదువుకొనవలెను.

2. దరఖాస్తులు పెట్టుచేసే పంపుటకు బదులు (సీలుచేయబడిన రైల్వే సర్వీస్ కమిషన్ ఫారములో పంపవలెను. ఆన్-రిజర్వుడ్ కమ్యూనిటీకి చెందిన అభ్యర్థులకు ఫారము 1-కి రు. 2/- వంతున, రిజర్వుడ్ అభ్యర్థులకు ఫారము 1-కి 50 న. పైసల వంతున రైల్వేస్టేషనులలో ఈ ఫారములు లభించును.

3. క్యాటగిరీ నెం. I మరియు II లకు దరఖాస్తులను పంపుటకు ఆఖరుతేది **16-1-64** వరకు పొడిగించబడినది. ఇతర వివరాలలో మార్పులేదు.

చిట్ టెండరు నోటీసు
సవరణ నోటీసు

అరకు-విశాఖపట్నం రోడ్ పొడుగునా ఎల్. ఎస్. 30/0 నుండి 38/3 వరకు ఫిల్టర్డ్ వాటర్ గ్రేవిటీ మెయిన్ యేర్పాటుచేయుట-మరియు విశాఖపట్నములో తాను యూనిట్ నుండి తాను సర్వీసు రిజర్వాయరు వరకు 700 mm. పి. ఎస్. సి. జి. మెయిన్ ఎల్. ఎస్. 30/0 నుండి 32/4+330' మరియు 600 mm 32/4+330 నుండి 38/3 వరకు యేర్పాటుచేయుట

లేక దానికి బదులుగా

800 mm డయామీటరులో; పి.ఎస్.సి.జి. మెయిన్ ఎల్.ఎస్. 30/0 నుండి 32/4+330' మరియు 700 mm 32/4+330' నుండి 38/3 వరకు ఏర్పాటుచేయుట.

పై పనులకు టెండర్లు అందుకొనుటకై లోగడ నిర్ణయించిన తేదీని ప్రస్తుతము 30-12-63 తేదీ సాయంత్రము 3 గంటల వరకు పొడిగించడమైనది. దాఖలైన టెండర్లు ఆదేదినము సాయి 4 గంటలకు తెరువబడును.

సూపరింటెండింగ్ ఇంజనీరు (పిహెచ్),
విశాఖపట్నం.

సి. పి. డబ్ల్యు. డి., నాగపూరు

హైదరాబాద్‌వద్ద సెంట్రల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూటునకు నివాసగృహము నిర్మాణానికై ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, నాగపూరు సెంట్రల్ డివిజన్, సి. పి. డబ్ల్యు. డి, నాగపూరు వారిచేత టెండర్లు తేది 9-1-64 వరకు అందుకొనబడును. ఎస్టిమేటు సొమ్ము రు. 5,11,770/- టెండరుఫారము ఖరీదు రు.15/- ఇతర వివరములకు 14-12-63 తేదీ గలఇండియన్ (ట్రేడ్ జర్నల్ చూడగోరదమైనది. DA-XI (1462)/63

ఎగువసీలేరు హైడ్రోఎలెక్ట్రిక్ స్కీము
టెండరు నోటీసునకు
సవరణ ప్రకటన

తేది 6-12-63 గల ఆంధ్రపత్రికలో ప్రకటింపబడిన పై ప్రకటన తాలూకు టెండరు పెట్టు 10-12-'63 తేదిన అంతకు ముందుబయిలిచిగలవనకు భాగమును **10-12-63** తేదీన ఆటుపరువాత లభించగలవని సవరించి చదువుకొనగోరదమైనది.

సూపరింటెండింగు ఇంజనీరు
సీలేరు హైడ్రో ఎలెక్ట్రికస్కీము,
సీలేరుపోస్టు (పయా) నర్సీపట్నం,
విశాఖపట్నంజిల్లా.

ఆంధ్రా యూనివర్శిటీ, వాల్తేరు
కావలెను

ఆంధ్రా యూనివర్శిటీ పోస్టులు వార్డనుగారి క్రిందనుండు బాలుర హాస్టల్ గృహములకు సానిటరి ఇన్‌స్పెక్టరు ఉద్యోగమునకు దరఖాస్తులు కోరబడుచున్నవి. జీతము స్కేలు రు. 105-4-145-5-160 యూనివర్శిటీ అలవెన్సులుగాను ఒక సంవత్సరమునకు రు.50/- ఇవ్వబడును. యూనివర్శిటీ రేట్లలో డి. ఎ. మరియు సి. ఎ. ఇవ్వబడును. సైకిలు అలవెన్సు వెలకు రు. 5/- యివ్వబడును. అభ్యర్థుల వయస్సు 25-40 సంవత్సరముల మధ్యనుండవలెను. కనీసము 5 సంవత్సరములు అనుభవముండవలెను.

అభ్యర్థులు సానిటరీ ఇన్‌స్పెక్టరు పరీక్ష లయియుండవలెను మరియు మైనర్ సానిటరీ ఇంజనీరింగు పరీక్ష లయియుండవలెను. పూర్వానుభవము కలవారికి ప్రాధాన్యతకలదు. ఎక్కువవిద్యార్హతలుకలవారు, ఎక్కువప్రారంభ జీతము నిమిత్తము పరిగణింపబడుదురు.

దరఖాస్తు ఫారములు స్వదస్తూరీతో రిజిస్ట్రారుగారికి 31-12-63 తేదీకిగాని తరువాతగాని పంపుట్లు వారికి కేరుగట్టు పంపవలెను.

అభ్యర్థులు ఇంటర్వ్యూకు పిలిచినచో వారి స్వంతఖర్చుతో రావలెను.

(సం) కె. వి. గోపాలస్వామి,
రిజిస్ట్రారు,
యూనివర్శిటీ ఆఫీసు, వాల్తేరు.

ఆంధ్రా యూనివర్శిటీ, వాల్తేరు

ఆంధ్రా యూనివర్శిటీ ఇంజనీరింగు కాలేజీ ప్రధాన కట్టడముగుకు ఏడవ బాయిలరు కెమిస్ట్రీ విభాగము తాళపు పనిని నిర్మించుటకు సీలుచేసిన టెండర్లను రిజిస్ట్రారు, ఆంధ్ర యూనివర్శిటీ, వాల్తేరు వారికే తేది 31-12-63 తేదీ సాయి 4 గంటలవరకు అందుకొనబడును.

షెడ్యూల్సు మరియు స్పెసిఫికేషనులు కావలసినవారు వాటి ఖరీదు రెండు రూపాయలు బుక్కొక్కదానికి రు. 4/- వంతున చెల్లించి, రిజిస్ట్రారుకు దరఖాస్తు చేసికొనవచ్చును.

(ఎ. ఎస్. సీతారామయ్య)
అసిస్టెంటు రిజిస్ట్రారు (అకౌంట్స్),
యూనివర్శిటీ ఆఫీసు, వాల్తేరు.

పంచాయితీ సమితి, యర్రగొండపాలెం (కర్నూలుజిల్లా)

త్రిపురాంతకము గ్రామము, త్రిపురాంతకస్వామి దేవాలయమువరకు ఘాటురోడ్ వేయుటకుగాను సీలుచేసిన టెండర్లు యర్రగొండపాలెం పంచాయితీ సమితి ఆఫీసునందు తేదీ 28-12-63 సాయి 3 గంటలవరకు తీసుకొనబడును. అదే దినము అయిదు గంటలకు సదరు టెండర్లు తెరువబడును.

పనిపేరు: త్రిపురాంతకము గ్రామము దేవాలయమువరకు ఘాటురోడ్ వేయుట.

యెస్టిమేటు మొత్తము: రు. 30,000/-
ధరావతు మొత్తం: రు. 750/-
పూర్తిచేయవలసిన కాలపరిమితి: ఆరు నెలలు.

2. చేసిన పనిబిలువునుండి 5% ప్రకారం సెక్యూరిటీ డిపాజిటుగా బిల్లులనుండి పట్టుకొనబడును.

3. ఒక్కొక్కదానికి టెండరు ఫారము ఖరీదు రు. 10/- (పదిరూపాయలుమాత్రం)

4. టెండరు ఫారము ఉ॥ 10 గంటల నుండి 5 గంటలవరకు ఆఫీసులో హెడ్ గుమాస్తావద్ద తీసుకొనవచ్చును.

5. టెండరు ఫారములు ఖరీదు రు. 10 మరియు ధరావతు మొత్తము రు. 750/- మార్కాపురం ఖజానాలో "యర్రగొండపాలెం పంచాయితీ సమితి ఫండు"కు కట్టి సదరు చలానాతో పాటుగా టెండరు ఫారముల ధరఖాస్తుతో పంపవలయును.

6. టెండర్లు మంజూరుచేయు విషయములో యర్రగొండపాలెం బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారు సర్వ అధికారము వుంచుకొన్నారు.

(సం) పయ్యాద్ ఖాశిం,
బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు, మార్కాపురం,
ఇన్‌చార్జి బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు,
యర్రగొండపాలెం.

SGA
ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు: స్టీల్ క్రిస్ట్ హౌస్, 4 వ ఫ్లోర్, దిన్‌షా వాచా రోడ్, బొంబాయి-1.

మద్రాసు-నాగపట్నం/స్ట్రెయిట్స్
t.s.s. 'స్టేట్ ఆఫ్ మద్రాస్'

తేదీ 8-1-64 న మద్రాసు నుండియు, తేదీ 9-1-64 న నాగపట్నంనుండియు బయలుదేరి వెళ్లును. ఇతర వివరములకై ఏజంట్లను సంప్రదించండి.

ఏజంట్లు:
టి.పి.వి. షేక్ మహమ్మద్ రౌథర్ & కో
41, రింగిచెట్టి వీధి, మద్రాసు-1.
ఫోన్: 22761 తంతి: "SHIPINDIA"

నాగపట్నం.
ఫోన్: 72. తంతి: "SHIPINDIA"



హైదరాబాదులోని ఉస్మాన్‌సాగర్‌లో ప్రజల వినోదంకోసం రాష్ట్ర సమాచారశాఖవారు బోటు వినోద విహార పడవలను ప్రవేశపెట్టారు. వీనికి తారామతి, ప్రేమమతి అని పేర్లుపెట్టారు. మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఈ నెల 9 వ తేదీన వీనికి ప్రారంభోత్సవంచేసి, స్థానిక జర్నలిస్టుల బృందంతోకలిసి పడవలో తొలి వినోదవిహారం చేశారు.

టి. ఐ. సైకిల్స్ సంస్థ ప్రగతి

డా॥ లక్ష్మణస్వామి ముదలియార్ ప్రశంస

మద్రాసు డిసెంబరు 19: ఈ నాడు ప్రైవేట్‌రంగం పరిశ్రమలను గూర్చి తెలిసినంతగా పబ్లిక్‌రంగం పరిశ్రమలను గూర్చి తెలియటంలేదనీ, అందువల్ల ప్రైవేట్ రంగం పరిశ్రమలు "పబ్లిక్" గాను, పబ్లిక్ రంగం పరిశ్రమలు "ప్రైవేట్" గాను వ్యవహరిస్తున్నాయని అనుకోవలసి వస్తోందనీ, రెడ్‌క్రాస్ సంఘం రాష్ట్ర శాఖ అధ్యక్షుడు, మద్రాసు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు అయిన డా. ఎ. లక్ష్మణస్వామి మొదలియార్ నేడు ఇక్కడ అన్నారు.

టి. ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియావారు తాము ఇంతవరకూ తయారుచేసిన 20 లక్షల సైకిళ్లలో చిట్టచివరి దానిని రాష్ట్ర రెడ్‌క్రాస్ సంస్థకు కానుకగా సమర్పించిన సందర్భంలో డా. మొదలియార్ ఈ వ్యాఖ్యలు చేశారు.

కానుక సమర్పణోత్సవం అంబత్తూరులోని టి. ఐ. సైకిల్స్ ఫ్యాక్టరీలో ఏర్పాటైంది. పలువురు సర్వక ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు హాజరయ్యారు. ప్రార్థన గీతాగానంతో కార్యక్రమం ప్రారంభమైంది. సంస్థ అధ్యక్షుడు శ్రీ ఎ. రామస్వామి మొదలియార్ అనివార్య కారణాలవల్ల ఉత్సవానికి హాజరుకాలేకపోయినందువల్ల ఆయన సందేశాన్ని శ్రీ కృష్ణమూర్తి సభికులకు వినిపించారు.

ట్యూబ్ ఇన్‌వెస్ట్‌మెంట్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎ. ఎం. ఎం. మురగప్ప చెట్టియార్ సభికులకు, డా. లక్ష్మణస్వామి మొదలియార్‌కు స్వాగతం చెబుతూ టి. ఐ. సైకిల్స్ సంస్థ ఇంతవరకూ సాధించిన అభివృద్ధిని వివరించారు. 1960 నాటికి, అనగా ఫ్యాక్టరీ ఏర్పాటైన దాదాపు 10 ఏళ్లకు మొదటి 10 లక్షల సైకిళ్లు ఉత్పత్తి చేయగలిగామనీ, రెండవ 10 లక్షల సైకిళ్లను ఆ తరువాత 3½ సంవత్సరాలలోనే తయారుచేసే వీలు కలిగిందనీ, మూడవ పది లక్షల సైకిళ్లు ఇంతకంటె కూడా తక్కువ వ్యవధిలోనే ఉత్పత్తి చేయగలమని ఆశిస్తున్నామనీ చెప్పారు. తమ ఫ్యాక్టరీ నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తోందనీ, ఈ విషయం ఇక్కడ సమావేశమైన వర్తకులే ధృవపరచగలరనీ అన్నారు.

సైకిళ్ల ధర విషయం ప్రస్తావించి, 1963 జులై మాసం నాటికి ఉన్న ధరలకు మించి అమ్మరాదని ప్రభుత్వం ఆంక్ష విధించిందనీ, ఉత్పత్తి ఖర్చులు క్రమేణా పెరుగుతూ ఉండటం దృష్ట్యా ఇది దురదృష్టకరమైన నిర్ణయమనీ ఆయన చెప్పారు.

మొదటి పది లక్షల సైకిళ్లలో చిట్టచివరి దానిని తిరుపతి వేంకటేశ్వరస్వామికి సమర్పించామనీ, రెండవ పది లక్షల సైకిళ్లలో చిట్టచివరిదానిని రెడ్‌క్రాస్ సంస్థకు సమర్పిస్తున్నందుకు సంతోషిస్తున్నామనీ అన్నారు. ఈ సందర్భంలో ఉత్తమ విద్యార్థికి ఇవ్వవలసిందని కోరుతూ దేశంలోని ప్రతి విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షునకు ఒక్కొక్క సైకిల్ అందజేస్తున్నామని ఆయన ప్రకటించారు. అరియక్కుడి శ్రీనివాసస్వామి వారికి కూడా ఒక సైకిల్ కానుకగా ఇస్తున్నామన్నారు.

డా. లక్ష్మణస్వామి మొదలియార్ రెడ్‌క్రాస్ సంస్థ తరపున సైకిల్ స్వీకరిస్తూ, టి. ఐ. సైకిల్స్‌వారు సాధించిన అభివృద్ధిని ప్రశంసించారు. సైకిల్ విద్యార్థులకు, పేదవారికి ప్రధానమైన ప్రయాణ సాధనమనీ, ఈ ఫ్యాక్టరీ తయారుచేస్తున్న సైకిళ్లు విద్యార్థులను విరివిగా ఆకర్షించగలవనీ ఆశిస్తున్నామనీ అన్నారు. రెడ్ క్రాస్ సంస్థ జాతి, మత, దేశ, కాం విచక్షణలు లేకుండా మానవాళికి సేవ చేస్తోందనీ, ఆ సంస్థకు టి. ఐ. సైకిల్స్‌వారు ఈ కానుక ఇవ్వటం ఎంతైనా సముచితంగా ఉన్నదని ప్రశంసించారు.

అరియక్కుడి శ్రీనివాసస్వామి ఆలయం తరపున ఆ దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షుడు శ్రీ వెంకటాచల చెట్టియార్ సైకిల్ స్వీకరించారు.

ఫ్యాక్టరీ వర్క్స్ డైరెక్టర్ శ్రీ బి. ఎ. ఫోర్బిత్ వందన సమర్పణం చేశారు.

*** సి టి సి సినిమాలు ***

ప్రాజా—మద్రాసులో
22-12-63 ఆదివారం ఉ॥ 10 గం.కు
శ్రీ ప్రొడక్షన్స్‌వారి
"శాంతినివాసం" (తెలుగు)
ఎ.నాగేశ్వరరావు,రేలంగి,కృష్ణకుమారి,నాగయ్య
మౌంట్‌రోడ్‌సందు ఇదే ప్రథమ ప్రదర్శనము.

ప్రభాత్—మద్రాసులో ఫోన్: 22282
ఇప్పుడు రోజూ మా॥ 2-45; సా॥ 6-15; రా॥ 9-45 గంటలకు ప్రదర్శింపబడుచున్నది
ఆప్త మిత్రులు (తెలుగు)
ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి,
కాంతారావు, రాజసులోచన, రేలంగి.

శ్రీరంగం

ఆంధ్రప్రదేశ్ తృతీయ మండల పోటీలు

లీగ్ ప్రాతిపదికపై అనంతపురంలో ప్రారంభం

అనంతపురం, డిసెం 20: లీగ్ ప్రాతిపదికపై చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలు పాల్గొంటున్న ఆంధ్రప్రదేశ్ పోటీలు జోన్ III, 1963 ఈ 18-న అనంతపురంజిల్లా స్టేడియంలో ప్రారంభమైనాయి.

పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్‌జనరల్ శ్రీ బి. ఎస్. కళ్యాణరావు ప్రారంభోత్సవం చేశారు.

తొలిరోజు ఫలితాలు: ఫుట్‌బాల్: కర్నూలు, అనంతపురాన్ని 1-0 గోలుతోను, హాకీలో, అనంతపురం, కడపను 3-0 గోలులతోను చిత్తూరు, కర్నూలును 1-0 గోలుతోను ఓడించారు.

వాలీబాల్: చిత్తూరు, కర్నూలును 3-15, 6-15, 15-3, 15-12, 15-13 గేములో ఓడించింది.

కబడీ: అనంతపురం, కర్నూలును 74-27 పాయింట్లతో ఓడించింది.

బాడ్మింటన్: కర్నూలు, అనంతపురాన్ని 29-20; 14-29; 26-23 గేములతో ఓడించింది.

19 వ తేదీ ఉదయం జరిగిన పోటీల ఫలితాలు.

బాడ్మింటన్: అనంతపురం, కడపను 29-20, 29-28 గేములతోను, కర్నూలు, చిత్తూరును 29-21, 29-28 గేములతోను ఓడించాయి.

వాలీబాల్: కర్నూలు, కడపను 15-3, 15-2, 15-6 గేములో ఓడించింది.

కబడీ: అనంతపురం, చిత్తూరును 5 3-5 పాయింట్లతో ఓడించింది.

ఒలింపిక్ ఫుట్‌బాల్ నాందీ పోటీలు

భారతజట్టు ప్రయాణం

న్యూఢిల్లీ, డిశంబర్ 19: ఒలింపిక్ ఫుట్‌బాల్ పోటీలకు ప్రాథమికంగా సింహళంతో ఆడే నిమిత్తం జాతీయ ఫుట్‌బాల్ జట్టు రాత్రి మద్రాసు మీదుగా కొలంబోకు బయలుదేరి వెళ్లారు. ఇందులో 12 మంది ఆటగాళ్లు ఉన్నారు.

మిగతా ఏడుగురు రేపు బయలుదేరుతారు. భారత జట్టుకు చునగోస్వామి కెప్టెన్‌గా వున్నారు.

ఆంధ్రా యూనివర్సిటీ రిజిస్ట్రార్

శ్రీ గోపాలస్వామి పదవీ విరమణ

విశాఖపట్నం, డిశంబరు 20: ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ శ్రీ కె. వి. గోపాలస్వామి మొన్న పదవీవిరమణ చేశారు. డిప్యూటీ రిజిస్ట్రార్‌కు 'ఛార్జి' అప్పగించారు. శ్రీ గోపాలస్వామి రిజిస్ట్రార్‌గా 21 ఏండ్లు పనిచేశారు.

నెల్లూరు జిల్లా కలెక్టరు శ్రీ ఎం. వి. రాజగోపాల్ రిజిస్ట్రార్‌గా ఛార్జి తీసుకుంటారని విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు డా. ఎ. ఎల్. నారాయణ జనవరి 10 వ తేదీ ఏ జరుగనున్న సిండికేట్ సమావేశంలో లాంఛనీయ ప్రకటిస్తారు. ఆ తరువాత శ్రీ రాజగోపాల్ రిజిస్ట్రార్‌గా 'ఛార్జి' తీసుకుంటారు. (స్వ. వి.)

రేసవుపారిపాలెం దరిమిలా ఈనాం

హైకోర్టు అప్పీలు గెలుపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిశంబరు 19: రేసవుపారిపాలెం 'దరిమిలా' ఈనాం దావా వ్యవహారంలో ఎస్టేట్సు రద్దు ట్రిబ్యునల్ తీర్పును డిక్రీని నేడు హైకోర్టు కొట్టివేసింది. ఈ విషయమై వచ్చిన అప్పీలును ఆమోదిస్తూ న్యా. శ్రీరుసిరెడ్డి ట్రిబ్యునల్ తీర్పు కవులుదారిచట్టం 12 వ సెక్షన్‌కు విరుద్ధంగా వున్నదన్నారు.

ఈ దరిమిలా ఈనాం వ్యవహారంలో భూమిఖామందు కవులుదార్లను మోసం చేశారని, ఒక కవులుదారును కట్టుకొని, రాజీ డిక్రీని సంపాయించాడని న్యాయమూర్తి అన్నారు.

మద్రాసు వార్తలు

యం. కరుణానిధి అరెస్టు

మద్రాస్, డిశంబరు 19: డి. యం. కె. శాసన సభాపక్ష ఉపనాయకుడు శ్రీ యం. కరుణానిధి మధురపోలీసులు మద్రాస్ పోలీసుల సహకారముతో ఇవాళ మధ్యాహ్నం వారి ఇంటి వద్ద అరెస్టుచేశారు. ఐ. పి. సి. 143,188 జాతీయ ప్రతిష్ఠ పరిరక్షణ చట్టము క్రింద 5 క్రింద కేసులతో ఈయనకు సంబంధమున్నట్లు తెలుస్తోంది. శ్రీ కరుణానిధి డి. యం. కె. పార్టీ కోశాధికారిగా కూడా వుంటున్నారు. పార్టీ అధ్యక్షుడైన అన్నాదురై శ్రీ యన్. వి. నటరాజన్‌నుకూడా అరెస్టు చేశారు. శ్రీ కరుణానిధి, శ్రీ నటరాజన్‌లను మధుర తీసుకొనివెళ్లారు.

మునిసిపల్ ఎన్నికల ప్రచారం

మద్రాస్, డిసెంబరు 19: నగర పోలీసు కమిషనరు డిసెంబరు 28 వ కార్పొరేషన్ ఎన్నికలలోపాల్గొనేపార్టీల ప్రతినిధులసమావేశమును ఏర్పాటు చేశారు. ఎన్ని సభలు ఎక్కడ జరుపుకోవాలనే విషయమై వివిధ పక్షాలమధ్య ఏర్పాటుకోసము ఈ సమావేశము ఏర్పాటు చేయబడింది.

సహకార రంగానికి 5 లక్షల కడుళ్లు

మద్రాస్, డిశం 19: తృతీయ ప్రణాళిక కాలములో దేశము మొత్తముమీద సహకార రంగములో 5 లక్షం కడుళ్లకు లైసెన్సులు ఇవ్వడానికి కేంద్రప్రభుత్వము అంగీకరించింది.

రాష్ట్రంలో 14 నూలు మిల్లులను ఏర్పాటు చేయనున్నట్లు పరిశ్రమలమంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ చెప్పారు. ఇప్పుడు మూడు మిల్లులు పనిచేస్తున్నాయి. మరొక మిల్లు ఏప్రిల్ నాటికి ఉత్పత్తి ప్రారంభిస్తుంది. మరో 8 మిల్లుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు.

నగరంలో బస్సులకు డిపోలు

మద్రాస్, డిసెంబర్ 19: 1964 మార్చినాటికి నగరములో బస్సులసంఖ్య 800 లకు చాటనున్నది. ఇప్పుడు 765 బస్సులు వున్నాయి. ఈ బస్సులను వుంచుటకుగాను అయినవరలో ఒక పెద్దడిపోను నిర్మిస్తున్నారు. రేపు అండియార్పేటలో ప్రారంభించనున్న డిపోలో 200 బస్సులకు ఆవకాశము వుంటుంది. ఈ డిపో నిర్మాణమునకు 7.5 లక్షలు ఖర్చుఅయింది. అడియార్ డిపోలో 200 బస్సులను వుంచుటకు ఏర్పాటు చేస్తారు. త్యాగరాయనగర్లో ఒక సబ్‌డిపోను ఏర్పాటు చేయదలచారు.

డాక్టర్ పి. శ్రీనివాసాచారి మృతికి సంతాపము

హైదరాబాద్, డిసెంబరు 18: ఉస్మానియా విశ్వవిద్యాలయం చరిత్రవిభాగము అధిపతి, అకాడమీ ప్రథమ కార్యదర్శి అయిన డాక్టర్ పి. శ్రీనివాసాచారి మృతికి సంతాపం తెలిపారు. వారు నల్లకుంట ఎస్. వి. ఇ. ఎస్. ఉన్నత పాఠశాలలో తెలుగు ఉర్దూ అకాడమీ ఆధ్వర్యాన జరిగినసభలో సంతాపము తెలియజేశారు. డాక్టరు బి. రామకృష్ణరావు అధ్యక్షత వహించారు.

సభ్యులందరు నిలుచుని సంతాపతీర్మానమును ఆమోదించి నిమిషంసేపు మౌనము పాటించారు. ప్రొఫెసర్ హెచ్. కె. షేర్వాని (శ్రీభాష మహమ్మద్ అహమ్మద్, శ్రీసి. రంగాచార్యులు, డాక్టరు కుమారి సరోజినీదేవి మాట్లాడారు.

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, డిశంబర్ 20: శ్రీ కొత్వాలు సీరయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు.

1. నల్లబియ్యం	70/83
2. దొడ్డుబియ్యం	54/55
3. అక్కుళ్ళబియ్యం	55.50/67
4. నంబరు:19 బియ్య

పండిత
డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
(ట్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

మహా శివరాత్రికి
రామేశ్వర యాత్ర
శ్రీరంగం, మధుర, కన్యాకుమారి, కొయంబత్తూరు, నీలగిరి, ఉడిపి, జోగ్ వాటర్ ఫాల్స్, గోకర్ణం, శృంగేరి, శ్రావణ బెళగోళా, మైసూరు, బెంగుళూరు, బ్రహ్మాంగారి మఠం, మహానంది, శ్రీశైలం వగైరా.
50 క్షేత్రములు: 35 రోజులు
టికెట్టు రూ. 210లు వివరములకు
సీతారామ యాత్రా స్పెషల్, తిరుపతి.

పి. కె. సాండు బ్రదర్స్ చెంబూర్ బ్రాంచి, బాంబే-71
యువ్వెద ఔషధములు తయారుచేయువారు

1964 క్యాలెండరు బహుమతి పథకం

ప్రఖ్యాత చిత్రకారుడు శ్రీ దలాల్ గారిచే చిత్రించబడిన శ్రీ దత్తాత్రేయ, శ్రీ గణేశ, శ్రీ కృష్ణ, శ్రీ లక్ష్మి ఆఫ్‌సెట్ ప్రింటెడ్ రంగు పటములు గల రాబోవు సంవత్సరం క్యాలెండర్లు డిస్ట్రిబ్యూషనుకు తయారుగా నున్నవి. వాటి డిస్ట్రిబ్యూషనుకైన బహుమతి పథకం యీ దిగువ తెలుపబడినది:

గ్రైపనో — 1 గ్రోస్ కొనువారికి ... ... 72 క్యాలెండర్లు
సిరప్ వాసకా — 1 గ్రోస్ కొనువారికి ... ... 72 క్యాలెండర్లు
టూత్ పౌడర్ — 1 గ్రోస్ కొనువారికి (చిన్న సైజు) ... 36 క్యాలెండర్లు
" — 1 గ్రోస్ కొనువారికి (పిడియు సైజు).. 72 క్యాలెండర్లు
" — 1 గ్రోస్ కొనువారికి (పెద్ద సైజు) ...144 క్యాలెండర్లు
బ్రాహ్మి ఆయిల్ — 1 గ్రోస్ కొనువారికి (100 మి.లిటర్స్) 72 క్యాలెండర్లు
" — 1 గ్రోస్ కొనువారికి (200 మి.లిటర్స్) 144 క్యాలెండర్లు

పై వాటిలో ఏదైనా రు. 2-50 లకు కొనువారికి టోకు వ్యాపారులవద్దనుండి ఒక క్యాలెండరు లభించును

ఆహారధాన్యాల దిగుమతి తగ్గింపు మనకే నష్టం

సబ్సిడీల పద్ధతిని ఇతర దేశాలు కూడా అనుసరిస్తున్నాయని స్వరణ్ సింగ్ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 19: ఆహార ధాన్యాల దిగుమతులు తగ్గించాలని పార్లమెంటు ఆహార వ్యవసాయశాఖ సలహా సంఘ సమావేశంలో నేడు పలువురు సభ్యులుచేసిన సూచనకు మంత్రి సర్దార్ శ్రీ స్వరణ్ సింగ్ సమాధానమిస్తూ దిగుమతులు కోసి వేయాలనే ధోరణి సమంజసమైనది కాదని అన్నారు.

సబ్సిడీలు లేకుండా కనీస వ్యవసాయ సరుకులను తామే ఉత్పత్తి చేసుకోలేనిచో, నత్రజని, తేయాకు, పొగాకు మొదలగు వాటి ద్వారా విదేశీద్రవ్యాన్ని ఆర్జించగల అవకాశాలను భారత్ పోగొట్టుకొనవలసి వస్తుందని స్వరణ్ సింగ్ అన్నారు.

శ్రీ స్వరణ్ సింగ్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. వ్యవసాయమంత్రి శ్రీ రామ్ సుభగ్ సింగ్, ఆహారమంత్రి శ్రీ ఎ. ఎం. థామస్ కూడా పాల్గొన్నారు. 1956-57 నుంచి 1962-63 వరకు విదేశ్యక్షకాలంలో ఆహార ధాన్యాల ఆమ్మకం నిమిత్తం భారతప్రభుత్వం రు. 146 కోట్ల 48 లక్షలు సబ్సిడీగా ఇచ్చినట్లు సమావేశంలో వెల్లడించబడింది.

కొందరు సభ్యులు దిగుమతులు పూర్తిగా మానుకోకపోయినా, తగ్గించినా ఆ మిగిలిన డబ్బును ఎరువుల దిగుమతులంటి వాటికి వినియోగిస్తే అధికోత్పత్తికి దోహదమవుతుందని సూచించారు.

శ్రీ స్వరణ్ సింగ్ సమాధానమిస్తూ కనీస గిట్టుబాటుధరలు కూడా వలుకవలంటే సబ్సిడీలు ఇస్తూనేవుంటామని, ఇట్టి విధానాన్ని మన ప్రభుత్వమేగాక ఆనేక ఇతరదేశాల ప్రభుత్వాలు కూడా అనుసరిస్తున్నవని చెప్పారు.

బియ్యం సేకరణధరలు, ఆహార ధాన్యాల దిగుమతులు, చెరకు నెమ్మదిగా యోగం, మొదలయినవి ఈ సమావేశంలో చర్చించారు.

ముడిలేని పిడిబుడికాలు:

ఆర్థికశాఖ ఉప మంత్రి ఆశాభావం

న్యూఢిల్లీ, డిశం 19: ప్రపంచ బ్యాంకు, ఋణదాతల సంఘం ఇస్తున్న అప్పులో ఎక్కువభాగం ప్రాజెక్టులతో ముడిలేకుండా లభించగలదన్న ఆశను నేడు లోక్‌సభలో ఆర్థిక శాఖ ఉపమంత్రి శ్రీమతి తారకేశ్వరి సిన్హా వ్యక్తం చేశారు.

శ్రీ డి. సి. శర్మ మరికొందరు సోషలిస్టు సభ్యులకు సమాధానం ఇస్తూ ఆమె ఇంకా ఇట్లా అన్నారు.

"భారతదేశానికి ఋణదాతల బృందం ఈ సంవత్సరం రు. 501 కోట్ల రూపాయలు సమకూరుస్తామని వాగ్దానం చేశారు. ఇందులో దాదాపు 2/5 వంతులనగా సుమారు రు. 200 కోట్లు ముడిలేని పిడిబుడికాలుగా లభించగలదని ఆశిస్తున్నాము. ఈ ఋణాలకు సంబంధించిన ప్రస్తావనలపై మంతనాలు త్వరలో [illegible] సంభవించగల అవకాశం వుంది."

"ఋణాలను ఫలితం వుండే పెట్టుబడుల క్రింద వాడతారా? లేక వినియోగపు అప్పుల క్రింద ఉపయోగిస్తారా అని శ్రీ త్యాగి ప్రశ్నించారు.

అందుకు అర్థికమంత్రి శ్రీకృష్ణమాచారి ఇట్లా సమాధానం చెప్పారు. ఈ పిడిబుడికాలను యంత్రాల పిడిసామానులను, పరిశ్రమలకు అవసరమైన వస్తువుల ముడి ద్రవ్యాలను దిగుమతి చేసుకోడానికి ఉపయోగించడం జరుగుతుంది. అందువల్ల అధనాన్ని పి. పరిశ్రమల కోసం వినియోగిస్తామో ఆ పరిశ్రమల యొక్క పెట్టుబడి వ్యయాన్ని అధికం అవుతుంది."

మాస్కోలోని ఘనా దౌత్య కార్యాలయం మూసివేత

—చుట్టూ పోలీసు బందోబస్తు

మాస్కో, డిశంబర్ 19: ఘనా, వైద్య విద్యార్థి శ్రీ అసరీ-అడ్డో ను ఒక రష్యన్ హత్య చేశారనే అనుమానంతో నిన్న 700 మంది ఆఫ్రికన్ విద్యార్థులు ప్రదర్శన చేసిన ఫలితంగా నేటి మధ్యాహ్నం ఘనా దౌత్య కార్యాలయంచుట్టు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. అక్కడికి ఎవ్వరూపోకుండా రోడ్లన్నీ బంద్ చేశారు.

దౌత్య కార్యాలయం ఉన్న రోడ్డుపై పోలీసులు కాపలి ఉన్నారు. ఎవ్వరినీ కార్యాలయంలోనికి వెళ్లనివ్వలేదు. కార్యాలయంలో ఎవ్వరూలేరని, దానిని మూసివేశారని పోలీసులు అంటున్నారు.

మధ్యాహ్నానికి రోడ్డుపై ఆఫ్రికన్లు ఎవ్వరూ కనబడలేదు. అయితే ఘనా దౌత్య ఉద్యోగి ఒకరు ప్రక్క ద్వారంలోనుండి కార్యాలయంలోనికి వెళ్లటానికి ప్రయత్నిస్తూ ఉండటం కన్పించింది.

తర్వాత ముగ్గురు ఘనా విద్యార్థులు కార్యాలయంలోనికి వెళ్ళటానికి ప్రయత్నించారు కాని పోలీసులు వారిని అడ్డగించారు. శ్రీ అడ్డో (29) అంత్యక్రియలకు సంబంధించి దౌత్యాధికారులతో మాట్లాడటానికి వచ్చినట్లు వారు చెప్పారు. ఇది పూర్తిగా రష్యన్ చర్య అయినది లేక ఘనా రాయబారి రష్యను ఈ విధంగా కోరినది తెలియటం లేదని పోలీసులు చెప్పారు.

తర్వాత సుమారు 100 మంది రష్యన్లు అక్కడకు దగ్గర్లో గుమికూడారు కాని పోలీసులు విజ్ఞప్తి చేయటంతో తొలగిపోయారు.

శ్రీ అసరీ-అడ్డో త్రాగి మత్తెక్కి వస్తితిలోఉన్నాడని, చలికి గడ్డకట్టుకుని మరణించాడని, అతనిని ఒకరు హత్యచేసిన చిహ్నాలేవి కనబడలేదని రష్యన్ ఉన్నతవిద్యామంత్రి ప్రదర్శకులకు వెల్లడిచేసినట్లు 'టాస్' ప్రకటించింది. అతని దేహం మంచులో కప్పబడి వున్నదని, చుట్టూ అడుగుజాడలుకాని, పెనుగులాట జరిగిన జాడకాని కనబడలేదు. అతని పెట్టె, ఓవర్‌కోటు దగ్గర్లో కనబడ్డాయి. అతని వస్తువులేవీ పోలేదు. ఎవరైనా హత్య చేసివుంటారని అనుమానించటానికి కారణం కనబడదని ప్రభుత్వ ప్రాసిక్యూటర్ కార్యాలయంవారు తెల్పినట్లు టాస్ ప్రకటించింది. ఈ కార్యాలయంవారు ఈ విద్యార్థి మరణాన్ని గూర్చి దర్యాప్తు జరుపుతున్నారు.

ఘనా ప్రభుత్వం మనావిద్యార్థి మరణానికి సంబంధించిన వార్తల విషయమై దర్యాప్తు జరుపుతున్నదని లండన్ అధికారవర్గాలు నేడు వెల్లడిచేశాయి. మాస్కోలోని ఘనా రాయబారి దర్యాప్తు చేస్తున్నారని వారు తెల్పారు. ఘనా వార్తాసంస్థ ఈ విషయాలను ప్రకటించింది. ఘనా వార్తాపత్రికలు, రేడియో ఈ విషయమై ఇంతవరకు ఎట్టి వ్యాఖ్యానం చేయలేదు.

నల్గొండ పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ టి. వెంకటనారాయణ అధ్యక్షులుగా మ్యు ప్రయాణికులసంఘం ఏర్పాటులయింది. శ్రీ పి. హెచ్. శంకరరావు ప్రధాన సలహాదారుడుగను, శ్రీ జె. వి. ఎస్. శాస్త్రి కార్యదర్శిగను వుంటారు.

హింసను వదిలితే నేరనిరోధ నిర్బంధచట్టం ఉపసంహరణ

ప్రతిపక్షాలవారికి నందా సవాలు: సవాలును ఆమోదించగా కొత్త సాకు

న్యూఢిల్లీ, డిసెంబర్ 19: అన్ని పార్టీలు హింసను త్యజిస్తే వేరనిరోధ నిర్బంధచట్టాన్ని ఉపసంహరించవలసిందిగా తాము తన ప్రభుత్వాన్ని కోరుతానని హోం మంత్రి శ్రీ నందా నేడు లోక్‌సభలో అడ్జర్నుడు సభలోని వివిధ ప్రతిపక్షాల నాయకులు, కమ్యూనిస్టులతో సహా అందరు హింసా విధానాలతో సంబంధంలేమిని ప్రకటించారు. అప్పుడు పి. ఎస్. పి. సభ్యుడు శ్రీ నాథ్ పాయ్ దేశీయాంగమంత్రి ఖన్నుడు ఈ బిల్లును ఉపసంహరిస్తారా అని ప్రశ్నించగా, "సభ్యులు వెళ్లి తమ పార్టీల అనుమతిని సంపాయించుకు వచ్చినప్పుడు ఏమి జరుగుతుందో చూద్దాం" అని సమాధానం ఇచ్చారు.

లోక్‌సభలో వేరనిరోధ నిర్బంధచట్టం పొడిగింపుకు సంబంధించిన బిల్లుపై చర్చకు సమాధానమిస్తూ దేశీయాంగమంత్రి శ్రీ నందా ఈ సూచన చేశారు. అప్పుడు స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ మ సా పి, సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ రామ్‌మనోహర్ లోహియా, ఎ. ఎస్. పి. నాయకుడు శ్రీ ద్వివేది, కమ్యూనిస్టుసభ్యులు శ్రీమతి రేణుచక్రవర్తి, మరో కమ్యూనిస్టు శ్రీ నంబియారు తమకు హింసలో విశ్వాసంలేదని విశదం చేశారు. అప్పుడు శ్రీ బాఫ్‌పాయ్ సభాపతి సంబోధించి ఇట్లా విన్నవించుకున్నారు సభలో అన్నిపార్టీలవారు కమ్యూనిస్టులతో సహా, దేశీయాంగమంత్రి ప్రతిపాదనను ఆమోదించారు గనుక, మంత్రిగారు ఇప్పుడు తమ బిల్లును ఉపసంహరించుకుంటారా?"

సభాపతి: బిల్లును సభవారిచేత ఆమోదింపజేయడానికి అది ఒక వాదమాత్రమే.

శ్రీ నందా లేచి సభాపతికి ఇట్లా చెప్పుకున్నారు: "నేను ఈ బిల్లుకు ఆమోదం కోసం ఆ మాట అనలేదు. నేను అట్లా అనమనిపించాడు. ఏపని అట్లా చెయ్యడంగూడా నా తరహాకాదు. నేను ఈ సభ్యులను ఒకటి అడుగుతాను. వీరు వెళ్లి ఇందుకు (హింసను త్యజించే విషయం) తమ పార్టీల అనుమతిని, అభ్యనుజ్ఞను సంపాయించుకునస్తే అప్పుడు ఏమి జరుగుతుందో చూద్దాం."

ప్రభుత్వం కార్మికులను ఏమన్నా చేస్తే, ఆత్మరక్షణకోసం ఆ కార్మికులు ఏమైనా చేయవచ్చునని ఒక కమ్యూనిస్టుసభ్యుడు అన్న మాటను పురస్కరించుకొని, "నా దగ్గర ఇటువంటి సంగతులనుగూర్చి సమాచారం చాలా వుంది. విన్నగూడా దౌర్జన్యాలను గూర్చిన సమాచారాలు నాకు ఎన్నోఅందాయి." అని శ్రీనందా అన్నారు.

ఆయన ఇంకా ఇట్లా చెప్పారు: "ఒక రెండు వందలమంది కార్మికులు, ఒక కంపెనీ మానేజరును ముట్టుముట్టి, చచ్చేదాకా వాని బాదిన ఉదంతం వుంది. ఇది ఈ నడుమనే జరిగింది. కార్మికులకు కష్టాలువుంటే వాటిని తీర్చుకునేందుకు తగిన ఏర్పాట్లు వున్నాయి."

ఇటువంటి సందర్భంలో పైరకం సంఘటనలు ప్రజాస్వామ్యంలో జరగవలసినవేనా? అవి ప్రజాస్వామ్యానికి పూర్తిగా వ్యతిరేకమైన పనులు.

శ్రీ ఉమానాథ్: భూస్వాములు గ్రామాల్లో రైతులను హత్యలు చేయలేదా?

శాంతియుతంగా ఉద్యమాలు ఆందోళనలు సాగించుకోవచ్చునని, అందుకు తమకు అభ్యంతరం ఏమీలేదని శ్రీ నందా విశదపరిచారు జాగ్రత్త అంటూ లేకపోతే ప్రజాస్వామ్యం దెబ్బ తినిపోతుందని, దేశంలో పరిస్థితులను అ మూలాగ్రం పరిశీలించే తాము ఈ బిల్లును తెచ్చామని, అంతేగాని కాంగ్రెస్ అధికారాన్ని స్థిరం చెయ్యడానికి తీసుకురాలేదని అయన అన్నారు.

"కమ్యూనిస్టులు ప్రజాస్వామ్యాన్ని భంగపరుస్తున్నారని, ధ్వంసంచేస్తున్నారని కొందరు అంటున్నారు. అయితే మతద్వేషాలను రెచ్చగొడుతున్నవారిమాట, కుల దురభిమానాలకు ప్రేరేపిస్తున్నవారిమాట, "ధనాధికారం"తో ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తున్నవారిమాట ఏమిటి?" అని అయన ప్రశ్నించారు.

నిర్బంధితులకు నిర్బంధకారణాలను వారివారి భాషలలో అందజేయాలని సభలో వచ్చిన సూచనను శ్రీ నందా ఆమోదించారు.

త్వరలోనే ఈ ఏర్పాటు చేయిస్తామన్నారు.

నిర్బంధితులకు పునరావరణను శ్రీ నందా సమర్థించారు. ఈ చట్టాన్ని ప్రభుత్వం రాజకీయమైన లాభాలనుసాధించడానికి వినియోగించింది అంటూవచ్చిన ఆరోపణలను అయన ఖండించారు. చట్టాన్ని ఎప్పుడు ప్రయోగించినా, అది తమయొక్క యోగక్షేమాలకోసమే ప్రయోగించబడిందని ప్రజలకు తెలుసు. ఈ చట్టం ప్రయోగించబడిన ప్రాంతాలలో ప్రతిపక్షాలు ఎవరైనా ఎన్నికలకు నిలబడితే, వారికి అక్కడ ఒక్క ఓటుగూడా పడదు" అన్నారు.

బిల్లును, చట్టాన్ని సమర్థిస్తూ శ్రీ నందా దాదాపు ఒక గంటసేపు మాట్లాడారు.

చట్టం పొడిగింపు వ్యవధిని మూడుసంవత్సరాలనుంచి 1 రోజుకు తగ్గించాలంటూ వచ్చిన ఒక సవరణను సభాపతి తోసిపేశారు. తక్కిన సవరణలు వీగిపోయినాయి. బిల్లు ఆమోదించబడింది.

లోక్‌సభకు ఎన్నిక: కాంగ్రెస్ విజయం

లోహార్, డిశంబర్ 19: లోక్‌సభకు బిలాస్‌పూర్ నియోజకవర్గంనుంచి కాంగ్రెస్ అభ్యర్థి డా. రంజిత్ సింగ్ ఎన్నిక అయినారు.

శనివారం జనసంఘం అభ్యర్థి శ్రీమదన్ లాల్ తుల్లా పోటీచేశారు.

కాంగ్రెస్ అభ్యర్థికి 86229 ఓట్లు, జనసంఘం అభ్యర్థికి 54156 ఓట్లు వచ్చాయి.

మద్రాస్, డిసెంబర్ 19: అఖిల భారత సాంకేతిక విద్యాసంస్థల మండలి ఇంజినీరింగ్ కళాశాలను ప్రారంభించుటకు అనుమతి ఇచ్చినట్లు తెలుస్తున్నది.


"SUPER"-నాజల్-డెస్టర్
హంగేరిలో తయారైనది.
ఒక్కొక్కటి రు. 408/- నికరం.


MD-1/B - టేబిల్ వ్యూయర్
వంక పెట్టు బెంచ్ (8 నిలిండర్లు)
హంగేరిలో తయారైనది.
యూనిట్ ధర రు. 14,100/- నికరం.


"PRW-3" ఇన్‌ఫ్లేటర్ మరియు నాజిల్ టెస్టింగ్ యూనిట్. పోలాండ్ తయారు. ఒక్కొక్కటి రు. 888/- నికరం.


"KM"-ప్రెజర్ టెస్టర్
హంగేరిలో తయారైనది.
ఒక సెట్టు ధర రు. 270/- నికరం.


"STB-1"-స్పార్క్ ప్లగ్ చెకింగ్ & సౌండ్ బ్లాస్టింగ్ మరియు యూనిట్ - పోలాండ్‌లో తయారైనది
ఒక్కొక్కటి ధర రు. 445/- నికరం.


టెస్టింగ్ ఆపరేటస్ టైప్
KP-6/24. పోలాండు తయారు.
ఒక్కొక్కటి ధర రు. 1400/- నికరం.


లూబ్రికేటింగ్ అగ్రిగేట్
"WAN-F" పోలాండు తయారు.
ఒక్కొక్కటి ధర రు. 2,800/- నికరం.


"WAN-4-F" - పోర్టబుల్
టైర్ ఇన్‌ఫ్లేటింగ్ గేజ్. పోలాండు
తయారు. ఒక్కొక్కటి రు. 170/- నికరం.

రాష్ట్ర వ్యాపార కార్పొరేషన్ చేత నిర్ణయించబడిన ధరలు మామూలు ఉపయోగదారులకు మాత్రమే.
అమ్ముటకు సిద్ధముగా వున్నవి. లభించు స్థలము:
చందులాల్ మెహతా అండ్ కో. ప్రైవేట్ లిమిటెడ్
9, న్యూ క్వీన్స్ రోడ్, బొంబాయి-4.

ఆనందదాయకమైన సమయాలను మరింత ఆనందదాయకముగా చేయండి

శుభాకాంక్షలను గాని, అభినందనలను గాని...శుభాకాంక్షల టెలిగ్రాం ద్వారా పంపించండి.
శుభాకాంక్షల టెలిగ్రాములను ప్రత్యేక సచిత్ర పత్రికపైన, చక్కని రంగుల కవరులో అందజేస్తారు.
వ్యక్తిగతమైనవైనా, సాంఘికావసరాలకు చెందినవైనా మీరు పంపుకొనడానికి ఎన్నో వాక్య సముదాయాలు ప్రత్యేకముగా కూర్చబడినాయి.
సాధారణ శుభాకాంక్షల టెలిగ్రాములకు కనీసపు ఛార్జి 75 నయా పైసలు ప్రతి అదనపు మాటకి 10 నయా పైసలు వసూలు చేస్తారు.

డీ లక్స్ సర్వీసు
ఇంతా సన్నిహితముగా వుండాలని మీ రనుకొంటే దానికి డీ లక్స్ టెలిగ్రాం వుండనే వుంది
మీరు కావలసినన్ని టెలిగ్రాములో నందేశాన్ని వ్రాయండి, కాని ప్రత్యేక సూచనల కాలములో మాత్రం "డీ లక్స్" అని మాత్రం వ్రాయడం మరచిపోకండి. మీ టెలిగ్రాము శుభాకాంక్షల సచిత్రపైన అందజేయబడుతుంది.

శుభాకాంక్షలు
లేక
డీ లక్స్
టెలిగ్రాములద్వారా
మీ సందేశాన్నందజేయండి

తంతి - తపాలా శాఖ
DA 61(4)

ఎలక్ట్రానిక్స్ కోర్సులపట్ల దేశంలో అశ్రద్ధ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విమర్శ: సిబ్బందికొరతతగ్గింపుకుసూచనలు

న్యూఢిల్లీ, డిశంబరు 19: ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగు కోర్సులను విశ్వ విద్యాలయాలు, ఇంజనీరింగు సంస్థలు అశ్రద్ధచేస్తున్నాయని, అందువల్ల ఈముఖ్యమైన ఇంజనీరింగు విభాగంలో సిబ్బంది కొరత ఏర్పడుతున్నదని యూనియన్ పబ్లిక్ సర్వీస్‌కమిషన్ వారు తమ 1962-63 నివేదికలో పేర్కొన్నారు.

ఈ ఎలక్ట్రానిక్స్ కోర్సులకు ఎక్కువ పీఠాలను కల్పించాలని కమిషన్ వారు ప్రభుత్వాన్ని కోరారు. అన్నిటి ఈవిభాగంలో ప్రభుత్వానికి కావలసిన సిబ్బందికి కొరత వుండదు అన్నారు.

వైద్యం, ఇంజనీరింగు, విజ్ఞానశాస్త్రం, అధ్యాపనము-వీటికి సంబంధించి తగిన అభ్యర్థులు దొరకడం లేదని, తగిన అభ్యర్థులు శేక వైద్యంలో 105, ఇంజనీరింగ్‌లో 94, విజ్ఞానశాస్త్రంలో 51, అధ్యాపనంలో 37 స్థానాలు ఖాళీగా వుండిపోయాయని ఈ కమిషన్ వారు వెల్లడిచేశారు.

సర్వీసు కమిషన్ పరీక్షలలో నిమ్నజాతులవారు బాగా పైకి వస్తున్నందున యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు సంతృప్తిని వ్యక్తం చేశారు. భారత పరిపాలనా విభాగంలోను, విదేశాంగశాఖ ఉద్యోగాలలోను ఈ జాతులకు కేటాయించిన స్థానాలు భర్తీ అయినట్లు పేర్కొన్నారు.

కమిషన్‌లో సంప్రదించకుండా కొన్ని ఉద్యోగాలు కేంద్రం నియామకాలేసే ఏర్పాటు ఒకటివుంది. ఈ నియమకాల విషయంలో ప్రభుత్వం జాప్యాన్ని కమిషన్‌వారు విమర్శించారు.


డన్‌లప్ హైవే అతిబరువుతో ఎక్కువ మైళ్లు తిరగడానికి
మిక్కుటమైన బరువు మోస్తూ దూరభారం వెళ్లవలసిన ట్రక్కులకు డన్‌లప్ హైవే ట్రక్కు మరియు బస్ టైరులు వేసుకుంటే అవి సురక్షితంగా ప్రయాణాని కుపకరించగలవు. ఈ టైర్లు అరిగినతర్వాత మళ్లీ కొత్తవాటిలాగా అయ్యేటట్లు రీట్రెడ్ చేయడానికి అనువుగా కేసింగ్ వుంటుంది కనుక ఈ టైర్లు వేలకొలది మైళ్లు ప్రయాణాని కుపకరించగలవు.
డన్‌లప్ హైవే
ఎక్కువ మైళ్లు ప్రయాణానికి
DGC-22 78

గంటల పంచాంగం

శ్రీ శోభకృత్తు సం॥ పౌష శుద్ధ పంచమి

1963 సం॥ డిసెంబరు 21 శనివారం

శ॥ పంచమి వ. 2-42; ధనిష్ఠ సా. 5-0; వర్జ్యం రా. 12-20 ల 1-58 కు.

కు॥ షష్ఠి డిసెంబరు 22 ఆదివారం

ఆ॥ షష్ఠి వ. 2-38; శతభిషం సా. 5-28; వర్జ్యం రా. 11-50 ల 1-26 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయిప యొనరించి
నరవర యప్రియము అవ మనులునకును దా
వొరులకు నవి పేయుకునికి
పరయణము పరమధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ శోభకృత్తు సం॥ పౌష శుద్ధ పంచమి శనివారం

సప్తమ నౌకాదళం

హిందూ మహాసముద్రంలో అమెరికన్ సప్తమ నౌకాదళం సంచారంపై ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ మంగళవారం నాడు రాజ్యసభలోనూ, గురువారంనాడు లోక్‌సభలోనూ సవివరమైన ప్రకటనలుచేసి, ఈ విషయంలో కలిగిన భయసంశయాలను పూర్తిగా నివృత్తి చేయడం మంచిదైంది. ప్రధాన మంత్రి ప్రకటనలను బట్టి, అమెరికన్ సేనాపతుల మండలి అధ్యక్షుడు జనరల్ టేయిలర్ చెప్పిన సంగతులను బట్టి, సప్తమనౌకాదళానికిసంబంధించిన ఈవిషయాలు స్పష్టంగా తెలియవచ్చాయి: అమెరికన్ సప్తమ నౌకాదళం మొత్తం కాకుండా, ఆ దళానికి చెందిన క్రొద్ది నౌకలు-ఒక విమాన వాహకనౌక, రెండుమూడుడిస్ట్రాయర్లు, ఒక నూనె టాంకరు-హిందూ మహాసముద్రంలోకి రావచ్చు; ఆ నౌకలు మన ప్రభుత్వ అనుమతి లేకుండా మన రేవులలోకి గాని, మన తీర సముద్ర జలాలలోకి గాని ప్రవేశించవు; అటువంటి అనుమతి కోసం అమెరికా ప్రభుత్వం ఇంతవరకూ భారతప్రభుత్వాన్ని అడగలేదు; భారత ప్రభుత్వం ఇవ్వలేదు. ఇంతవరకు తెలిసిన దాన్నిబట్టి, మన రేవులలో గాని, తీరజలాలలోకిగాని ప్రవేశించే సంకల్పం అమెరికన్ నౌకలకు లేదు; ఈ సప్తమ నౌకాదళ సంచారం మనకు దూరంగా ఎక్కడో సముద్రంలో జరుగుతుంది గనుక, మన దేశ ప్రయోజనాలకు నష్టం కలుగుతుందేమో నన్న భయంలేదు. అంతేగాక, మధ్యధరా సముద్రంలో ఆరవ నౌకాదళాన్ని అట్టిపెట్టినట్లే, హిందూ మహాసముద్రంలో సప్తమ నౌకాదళాన్ని శాశ్వతంగా ఉంచాలనే ఆలోచనలేదని స్పష్టం చేయడంవల్ల, స్థావరాలకోసం భారత్‌ను, తదితర ఆగ్నేయ ఆసియా దేశాలను అమెరికా ఒత్తిడి చేస్తుందన్న భయానికి కూడా ఆస్కారంలేదు.

ఇన్నింటినిబట్టి సప్తమనౌకాదళ సంచారంగురించి అమెరికా ప్రభుత్వం భారత ప్రభుత్వంతో సంప్రదించలేదు; సంప్రదించవలసిన అవసరం కూడాలేదు. హిందూ మహాసముద్రం మన ఆధ్వర్యంక్రింద లేదు; అది అన్నిదేశాలకు సంబంధించినది; ఏ దేశం యుద్ధనౌకలైనా నడి సముద్రంలో యథేచ్ఛగా విహరించే హక్కుంది. ముఖ్యంగా యుద్ధచర్యలనేవేమీ లేనప్పుడు ఈనౌకల విహారానికి ఎట్టి అభ్యంతరం ఉండరాదు. ఇక అమెరికన్ నౌకల విహారంలో ఏదో సమష్టి విన్యాసాల వ్యూహం ఇమిడి ఉన్నట్లు కొందరు అనుమానిస్తున్నారు. అటువంటివ్యూహంఉన్నా తప్పులేదు; ఎన్నో ఏళ్లగా కామన్వెల్తునౌకల సమష్టి విన్యాసాలలో భారతనౌకలు పాల్గొంటూనే ఉన్నాయి; ఇటీవలసమష్టి వైమానిక విన్యాసాలు కూడా ఏర్పాటు చేసుకున్నాం. అయినా అటువంటి విన్యాసాల సంకల్పంఏదీ లేనేలేదని శ్రీ నెహ్రూ వెల్లడించడంచేత ఈ అనుమానానికికూడా అవకాశం లేదు. కనుక ఇందులో అమెరికా ప్రభుత్వానికి భారత ప్రభుత్వం అధిక్షేపణ తెలపాల్సిన అవసరంగాని, అధిక్షేపణకు తగిన ఆధారంకాని లేదని స్పష్టమవుతోంది. విషయం తెలియక ముందు ఈసమస్యపై చర్చ లేవదీయడంలో తప్పులేదు కాని, ఇన్నిసంగతులు బయట పడిన తరువాత, ప్రతిపక్షాల వారు, ముఖ్యంగా కమ్యూనిస్టులు, ఇంకా గొడవ సాగిస్తే అర్థం ఉండదు; నిజానికి ప్రధాన మంత్రి మొదటి ప్రకటనతోనే సంతృప్తి చెంది ఉండాల్సింది.

పోతే సప్తమ నౌకాదళానికి సంబంధించిన మరో ముఖ్య విషయం ఇంకా అస్పష్టంగానే ఉంది; అది అమెరికన్ యుద్ధనౌకలు హిందూ మహాసముద్రంలో ఎందుకు విహరించదలచాయి? అమెరికా సాధించదలచిందేమిటి? అన్నది. హిందూ మహాసముద్రజలాలతో పరిచయం చేసుకోవాలనే ఈ సంచారం బహుశః ఏర్పాటై ఉంటుందని తప్ప శ్రీ నెహ్రూ మరేమీ చెప్పలేదు. భారత దేశంపైనా దక్షిణ వియత్నాం తాయ్‌లాండ్ మొదలైన దేశాలపైనా కమ్యూనిస్టు చైనా దాడి చేయకుండా బెదిరిస్తూ, ఆ దేశాలకు తన సహాయం గురించి భరోసా ఇచ్చేందుకు చైనాతో చెలిమి చేస్తున్న పాకిస్తాన్‌కు, ఆ దేశంలో తమకు స్థావరాలు అక్కర్లేదని నిరూపించేందుకు, మలయాసియా దాడికి దిగకుండా ఇండోనీషియాను నిరోధించేందుకు అమెరికాకు ఈఆలోచన కలిగినట్లు కొన్ని వర్గాలవారు చెబుతున్నారు. ఇందులో ఎంత నిజం ఉన్నదో తెలియదు. పాకిస్తాన్, ఇండోనీషియాలకు ఇది ఏమాత్రం బెదురుగా ఉంటుందో చెప్పలేముకాని భారతదేశంపైగాని, తదితర ఆగ్నేయ ఆసియా దేశాలపైగాని భూమార్గాన పదాతి, వైమానిక బలాలతో దురాక్రమణకుదిగే చైనాను, ఇలా మూడునాలుగు యుద్ధనౌకలతో నిరోధించగలమని గాని, చైనా జంకుతుందని గాని అమెరికా అనుకుంటే అది చాలా పొరపాటు. చైనాను నిరోధించే మార్గం ఇది కాదు.

మంత్రుల పర్యటన

హైదరాబాద్, డిసెంబర్ 19: ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి జనవరి 2 వ తేదీన కారులో నాగార్జునసాగర్ వెడతారు. అక్కడ ఒక పైజ్జాక కార్యక్రమానికి అధ్యక్షత వహించి జనవరి 3 వ తేదిన తిరిగివస్తారు.

విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు 21 వ తేదీన ఉదయం 10 గం. లకు రాష్ట్ర విద్యా మహాసభను ప్రారంభించుటకుగాను 20 వ తేదీన బయలుదేరి నరసాపురం వెడతారు. 22 న తిరిగి వస్తారు.

ముఖ్యమంత్రి శ్రీ అంపాటి వెంకట్రామయ్య 23 వ తేదీన గుంటూరు వెడతారు. మర్నాడు తెనాలికి వెడతారు. 25 వ తేదీన పా 5 గంటలకు తిరుపతిలో బహిరంగ సభలో మాట్లాడతారు. డిసెంబర్ 25 న బయలుదేరి మద్రాస్ వెడతారు. 29 వ రాజధానికి తిరిగి వస్తారు.

కాస్మిక్ కిరణ శోధనలో భారత్ పురోభివృద్ధి

సోవియట్ శాస్త్రజ్ఞుల ప్రశంస: చంద్రగ్రహ యాత్రలో పూర్తి రక్షణ

మదనపల్లి, డిసెంబరు 20:

భారతదేశంలో శాస్త్రీయవిజ్ఞానం ముఖ్యంగా కాస్మిక్ కిరణ పరిశోధన విశేషంగా అభివృద్ధిచెందినట్లు తమ పర్యటనలో ద్యోతకమైందని సోవియట్ విజ్ఞానశాస్త్రాల అకాడెమీకి చెందిన లెబెడెవ్ భౌతిక పరిశోధనా కేంద్రం అధిపతి ఆచార్య జె. ఏ. స్మొరోడిన్ తెలియజేశారు.

అంతరగ్రహయానంలో కాస్మిక్‌కిరణ ధార్మిక శక్తి ప్రసార సమస్యను పరిష్కరించగలిగే జరుగుతున్న కృషిలో భారత, సోవియట్ శాస్త్రజ్ఞులమధ్య సమాయ సహకారాలకు అవకాశం ఉన్నదనే భావిస్తున్నానని నిన్న మధ్యాహ్నం త్యాగరాయనగర్‌లో సోవియట్ కాన్సులేట్‌కు చెందిన సమాచార కార్యాలయంవద్ద పత్రికా ప్రతినిధులగోష్ఠిలో క్రమంగిన్నూ ఆయన వ్యక్తపరిచారు.

డిసెంబర్ 2 నుంచి 15 వరకు జైపూర్‌లో జరిగిన కాస్మిక్ కిరణాల ఆలూమ్ అంతర్జాతీయ శాస్త్రజ్ఞుల సమావేశానికి సోవియట్ యూనియన్‌నుంచి పోయినవ 11 మంది సభ్యుల ప్రతినిధివర్గంలో ఇద్దరుగురు అగోష్ఠిలో పాల్గొన్నారు. వీరు ఆచార్య జె. ఏ. స్మొరోడిన్ (లెబెడెవ్ భౌతిక పరిశోధక కేంద్రంలో ప్రయోగశాల అధిపతి); ఆచార్య ఇ. షెయిన్ బెర్గ్ (లెబెడెవ్ కేంద్రంలో సిద్ధాంతవిభాగం అధిపతి); డా. ఎ. కజ్‌మిన్ (యూకుట్స్క్‌వద్దగల కాస్మో ఫిజికల్ పరిశోధక కేంద్రంలో కాస్మిక్ కిరణాల ప్రయోగశాల అధిపతి); డా. ఇ. కోలోమెట్స్ (అల్మా ఆటావిశ్వవిద్యాలయంలో కాస్మిక్ కిరణ ప్రయోగశాల అధిపతి), ప్రొఫెసర్ నీనాగనసిలోవా. విద్యుదయస్కాంత కాస్మిక్ కిరణాల నిపుణురాలు.

పత్రికా ప్రతినిధులు ప్రశ్నలకు సమాధానం చెబుతూ, కాస్మిక్ కిరణాలపై అంతర్జాతీయ సదస్సుకు సభ్యుడిగా నిర్ణయం వెలువడేదీ, యీ విషయంలో భారతీయ శాస్త్రజ్ఞుల పరిశోధనలు అంతర్జాతీయ ప్రమాణాలను అందుకున్నట్లు నిష్పక్షపాతుకున్నదని ఆచార్య స్మోరోడిన్ చెప్పారు.

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ప్రారంభోత్సవం జరిపిన జైపూర్ మహాసభ గొప్పగా విజయవంతమై గట్టి లక్ష్యం అభివర్ణించారు. కాస్మిక్ కిరణాల పరిశోధనలో సోవియట్ యూనియన్ మంచి అభివృద్ధి సాధించి అంతరిక్షంలో మనుష్యయాగం భద్రంగా జరిగేటట్లు చేయుటలో విజయవంతమైనదని ఆయన తెలిపారు. దీని ఫలితంగానే సోవియట్ యూనియన్, లరుగురు అంతరిక్ష యాత్రికులను భూమార్గానికి పంపటంలో కృత కృత్యులు కాగలిగిందన్నారు. వీరిలో లయిదుగురు భారత్‌ను దర్శించి వున్నారు.

మానవ శరీరంలో అణుకణువు కాస్మిక్ కిరణ ప్రభావానికి లోనవుతున్నదని, అంతరిక్షంలో పైపైకి వెళ్లున్నకొద్దీ వాటి ధార్మికశక్తి ప్రసార తీవ్రత అధికమౌతుందనీ ఒక ప్రశ్నకు సమాధానంగా ఆచార్య స్మోరోడిన్ చెప్పారు. అంతర గ్రహయానంలో అంతరిక్ష యాత్రికులకు ప్రమాదకరంగా సూర్యుని నుంచి కాస్మిక్ కిరణాలు ప్రవాహం విరజిమ్ముతుంటాయనీ, ఆ యాత్రికులకు వాటి బారినుంచి రక్షించవలసి వుంటుందనీ గూడా సోవియట్ కాస్మిక్ కిరణ శాస్త్రజ్ఞులు తెలిపారు.

అంతరగ్రహ యానంలో మానవులకి భద్రత ఉంటుందని తోసిపుచ్చ సోవియట్ యూనియన్ ఆ పనికి సాహసించబోమని ఆయన వివరించారు.

చంద్రగ్రహ యాత్ర

మానవులు ప్రమాదంగా చంద్రగ్రహంలో ప్రవేశించటం మనము చూస్తామని ఆయన చెప్పారు. అయితే ఖచ్చితంగా అటికి యిది పిచ్చ అవుతుందనిమాత్రం ఆయన సూచించలేదు. చంద్రగ్రహ యాత్రలకు సోవియట్ యూనియన్ త్వరలో పూనుకు టుందనీ, చంద్రుడిలోపలివైపు మానవునికి సూటిగా సూర్యకిరణాలు తగలకుండా నిరోధించటం పాధ్యమనే ఆయన భావిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కొంతకాలం పాటు అక్కడ ఉండటానికి అనువైన వాతావరణం కల్పించగలగడం సాధ్యమేనన్నారు, అయితే మానవు డక్కడ ఎంతకాలం జీవించగలిగేది చెప్పలేమన్నారు.

సోవియట్ వైఎస్‌కాస్మోస్ శ్రీ ఓ. ఎస్. కిట్సెంకో అరిఘుడు స్వాగతంచెప్పి, శాస్త్రజ్ఞులను పత్రికలవారికి పరిచయంచేశారు.

జ్యోతిబాసు పిడుదల

కలకత్తా, డిసెంబర్ 19: పశ్చిమ బెంగాల్ శాసనసభలో ప్రతిపక్షనాయకుడు శ్రీ జ్యోతిబాసు ప్రభుత్వ ఉద్యోగులపై నేడు విడుదల చేయబడ్డారు.

రిష్యాకు అమెరికా ధాన్యం

మళ్లీ చర్చలకు యత్నం

వాషింగ్టన్, డిసెంబర్ 18: సోవియట్ యూనియన్ 40 లక్షల టన్నుల అమెరికా గోధుమలు కొనుగోలుచేసే విషయమై మళ్లీ సమాలోచనలు ప్రారంభించడానికి ప్రయత్నించే నిమిత్తం అమెరికా ధాన్యం వర్తకులు మాస్కో వెళ్లారని నేడు తెలియవచ్చింది.

అమెరికా వ్యవసాయ మంత్రి శ్రీలర్ విల్సన్ ఫ్రీమన్ ఈనెల ఇక్కడ విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ, చిక్కులు ఉన్నమాట నిజమే అయినా ఆక్టోబరుమాసంనుంచి కొనసాగుతున్న సమాలోచనల పర్యవసానంగా సోవియట్ యూనియన్ అమెరికా గోధుమలుపెద్దమొత్తాన కొనుగోలుచేసే అవకాశాలు బాగా ఉన్నాయని తెల్పారు.

కమ్యూనిస్టు దేశాలతో వ్యాపారం చెయ్యడానికి అమెరికయేతర వర్తకులకు ప్రభుత్వపామిని నిషేధిస్తూ ప్రజాప్రతినిధులసభ సోమవారంనాడు ఒక సవరణను ఆమోదించటం శోచనీయమని శ్రీ ఫ్రీమన్ అన్నారు. అయితే ఈ సవరణను సెనెట్ తిరస్కరించగలదన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

సోవియట్ యూనియన్‌కు గోధుమలు అందజెయ్యడానికి కావలసిన వాణిజ్యపరవర్తకులకు ప్రభుత్వం పామి ఇవ్వకపోతే ప్రస్తుత సమాలోచనలు దెబ్బతినిపోయనవి శ్రీ ఫ్రీమన్ భావిస్తున్నారు.

అమెరికా తెలిసినంతవరకూ, అమెరికా ధాన్యం వర్తకులు న్యూయార్క్‌లోని సోవియట్ ఎగుమతి దిగుమతిసంస్థద్వారానే తమ వస్తువులు ఒప్పందాలతో ఉన్న సోవియట్ కొనుగోలుదారులు బ్యాంకుల ద్వారానే సోవియట్ కొనుగోలుదారులతో ఇంకా సమాలోచనలు జరుపుతూనే ఉన్నారని ఆయన చెప్పారు.

ధాన్య సేకరణ ఎవరినుంచి?

మద్రాసు, డిసెంబరు 21: 1963-64 లో భారతప్రభుత్వం అంతకుముందు నిర్ణయించిన ప్రత్యక్షంగా రైతులనుంచి ఎంతకాలి రెండుబస్తాల చొప్పున ధాన్యం సేకరించడంలేనట్టు, దీనిగురించి రైతులతో సంప్రదించవలసిందిగా జిల్లా కలెక్టర్లను కోరినట్టు వ్యవసాయమంత్రి శ్రీ బలరామరెడ్డిగారు ఈనెల 9 వ తేదీన శాసనసభలో ప్రకటించారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు ఈనెల 18 వ తేదీన నెల్లూరులో విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రలో లెవీపద్ధతిని, రైతులనుండికాక దళారి వర్తకులనుంచి ధాన్యం సేకరిస్తామని చెప్పారు.

రైతులనుండికూడా ధాన్యం సేకరించి దేశంలో బియ్యంనిల్వలు పెంచాలన్న యోచన కేంద్రప్రభుత్వానికికలదని ఢిల్లీనుంచి వార్తలు వస్తున్నవి.

అందువల్ల ధాన్యసేకరణ అనేది రైతులనుంచా లేక దళారి వర్తకులనుంచా అనేది ఇంతవరకు స్పష్టంకాలేదు.

సోవియట్‌ల విహార ప్రదర్శనలు

శాసనసభ్యులు జీతాలు పెంచుకున్నందుకు

హైదరాబాద్, డిసెంబర్ 18: శాసనసభ్యుల జీతాలను పెంచుకున్నందుకు అసమ్మతిగా వచ్చే శాసనసభ సమావేశాలప్పుడు సోవియట్‌ల విహార ప్రదర్శనలు జరపాలని ఆంధ్రప్రదేశ్ సోషలిస్టుపార్టీ నిర్ణయించింది.

కరీంనగర్ జిల్లాను నుల్లావూర్ గ్రామంలో జరిగిన రాష్ట్ర సోషలిస్టుపార్టీ వార్షిక సమావేశములో ఒకవైపున ప్రజలపై పన్నులు విధిస్తూ శాసనసభ్యులు తమ జీతాలను పెంచుకోవడము అన్యాయమని తీర్మానము చేయబడింది.

రాజమండ్రి పేపరు మిల్లును ప్రయివేటు రంగానికి బదిలీచేయడాన్ని నిరసించింది. కాంగ్రెసును ఓడించినందుకు గోవా ప్రజలను అభినందించింది.

విద్యుత్ సంస్థ ఉద్యోగి దుర్మరణం

హైదరాబాద్, డిసెంబర్ 19: విద్యుత్ సంస్థ సీధి డివిజన్ విభాగములో పనిచేసే బ్రమ్మయ్య నిన్న పల్లెపాడ్ సమీపములో విద్యుదాఘాతమువల్ల మరణించాడు. దాటి పోయే వారెవరో శవాన్ని ఉస్మానియా ఆస్పత్రికి చేర్చారు.

ఈ ఉద్యోగి మరణముగూర్చి వివరణ జరిపించవలసిందిగా హైదరాబాద్ రాష్ట్ర విద్యుచ్ఛక్తిశాఖ ఉద్యోగులసంఘం కార్యదర్శి విద్యుత్ సంస్థకు విజ్ఞప్తి చేశారు.

బ్యాంకింగ్ బిల్లు

సెలెక్టు కమిటీకి పంపాలనే సూచనకు ఉపఆర్థికమంత్రి తిరస్కృతి

న్యూఢిల్లీ, డిసెంబరు 19: బ్యాంకింగ్ శాసనాల బిల్లును పరిశీలక సంఘానికి నివేదించాలన్న సూచనను ఉపఆర్థికమంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నేడు లోక్‌సభలో తోసిపుచ్చారు బ్యాంకులు జాతీయం చేయాలన్న సూచనను కూడా నిరాకరించారు.

"ఈ బిల్లుకు మూడు లక్ష్యాలున్నాయి. ఆర్థికశక్తి కొందరి చేతుల్లో కేంద్రీకృతం కావడాన్ని నిరోధించి వాణిజ్య బ్యాంకులపై యాజమాన్యం విస్తృతపరచడం, ద్రవ్య, పరపతి విధానాలు బాగా అమలుచేసే విధి పరపతి సంస్థల కార్యకలాపాలను సమన్వయపరచే శక్తిని రిజర్వు బ్యాంకుకు కలిగించడం; దేశాభివృద్ధికి మరింతగా దోహదమిచ్చే విధంగా బ్యాంకులను నిర్వహించడం."

"ఈ బిల్లు పరిశీలక సంఘానికి నివేదించబడితే ఇంకా ఆలస్యం జరుగుతుంది. అది దేశ ప్రయోజనాలదృష్ట్యా వాంఛనీయంకాదు. బ్యాంకింగ్ కంపెనీ డిపాజిట్ లేక దానిలో సంబంధంకల వ్యక్తిని ఎవరియినాసరే తొలగించే అధికారం రిజర్వు బ్యాంకుకు ఇవ్వడమంటే అర్థం నిరంకుశంగా తొలగింపు జరుగుతుందనిగాదు. ఏవిధిస్థితులలో డైరెక్టర్లను, అధికారులను, తొలగించవచ్చో బిల్లులోనే పేర్కొనబడింది. అసలు ఈ క్లాజుకూడా రెండు సవరణలు ప్రతిపాదించబోతున్నాం. దీనిప్రకారం తొలగింపబడిన వ్యక్తి నిర్ణీత కాలంలోగా కేంద్రప్రభుత్వానికి అప్పీలు చేయవచ్చు. రిజర్వుబ్యాంకు నియమించే అదనపు డైరెక్టర్ల సంఖ్య మొత్తం డైరెక్టర్లలో 1/3 వంతు మించి వుండబోదు."

బిల్లును వ్యతిరేకిస్తూ శ్రీ ఎం. ఆర్. మసాని (స్వ. పా.) ఇది పక్షపాతమే నాశనం చేస్తుందని పొచ్చరించారు. బ్యాంకింగ్ వ్యవస్థను సమగ్రంగా పరిశీలించి సరియైన పద్ధతిలో చేయడానికి ఒక సంఘాన్ని నియమించాలని కోరారు. శ్రీయుతులు సుభద్రా జోషి, సావిత్రి నిగం, భగవత్ ఝా ఆజాద్, పేమరాజ్, కె. సి. శర్మ, (కాం) బ్యాంకులను జాతీయం చేయాలన్నారు. శ్రీ శ్యాం లాల్ (ప్రోగ్ర) వ్యతిరేకించారు. బిల్లును శ్రీ ప్రభాకర్ (కమ్యూ) సమర్థించారు. అస్తి సంపాదనకుగల ప్రాథమిక హక్కును ఈ బిల్లు పరిమితం చేస్తుందని శ్రీ మొరార్జీ, శ్రీ వి. బి. గాంధి, వాదించారు.

రేపు క్వశ్చనరీ చర్చ ప్రారంభిస్తారు.

ఉస్మానియా విద్యార్థి సమితి ప్రారంభం

హైదరాబాద్, డిసెం 19: కేంద్ర మాజీ ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ డిసెంబర్ 21 న మధ్యాహ్నం 12 గం॥ లకు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కాలేజీలోఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థి సమితిని ప్రారంభించి, ఆంధ్రప్రదేశ్ పొస్టుగ్రాడ్యుయేట్ సంఘంలో ఉపన్యసిస్తారు. ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షత వహిస్తారు. ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీ డి. ఎస్. రెడ్డి ఉపన్యసిస్తారు.

ధాన్య సేకరణ — రైతుల సమస్యలు

డిసెంబరు 21, 1963

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వ సహాయంతో ఈ సంవత్సరం ఆంధ్రప్రదేశ్‌లోని సాగని భూముల విస్తీర్ణమును బట్టి ఎ. కి 2 బస్తాలచొప్పున ప్రతి రైతు నుండి ఒక కి రూ 16-00 నుండి 21రూ. రూపాయిల ధర ప్రకారం సేకరించవ సున్నట్లు వ్యవసాయశాఖామాత్యులు శాసన సభలో ప్రకటించిరి. ధరను పెంచవలసినదిగా చేసిన రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తిని కూడా కేంద్ర తిరస్కరించినట్లు మంత్రి ప్రకటన తెల్పుతున్నది. ఈ విధానం ఆమలు జరుపుటలో ప్రభుత్వంవారికి— రైతులకు విర్బంధమున్న సీధక బాధకాలు— కష్టనష్టములు తెలుసుకొన వలసియున్నది. సేకరణకు సంబంధించిన విధానాలు ఆచరణలో ఎలా ఉండునో ప్రభుత్వం వివరాలు కొరకు ప్రజలు ఎదురు చూస్తున్నారు.

ధరలో తేడాలు

మార్కెటు రేటుకంటె, రైతుకు గిట్టుబాటయ్యే రేటుకంటె ప్రభుత్వం ప్రకటించిన రేట్లు చాలా తక్కువ. మార్కెటు రేటు బస్తా 1 కి రు 26 వరకు కొత్త ధాన్యం ఉన్నది. రాష్ట్ర ధాన్య ఉత్పత్తిదార్ల మహాసభవారు వివిధ జిల్లాల నుండి సేకరించిన వ్యవసాయ ఖర్చుల ప్రమాణిక ప్రకారం బస్తా 1 కి రు 30 నుండి 34 రూపాయిల వరకు గిట్టుబాటవు దున్నదని తేలినది. ఈ రేటు ఖర్చులు— రైతు కుటుంబం (5 గురు సభ్యులు)నకు సామాన్య ఖర్చు మాత్రమే లెక్కకు తీసికొనబడి నిర్ణయం చేసిరి. అరి వృష్టి అవాసృష్టి, పశువుల, పని ముట్లు, తెగుళ్ళు, నష్టములు, రైతుకుటుంబ, శుభ, అశుభ కార్యములు ప్రభుత్వ శాఖల సాదట్లు, గృహనిర్మాణం, మరమతులు, వివాహాది శుభకార్యములు, ఉన్నత, విద్య, అకస్మిక అనారోగ్య, వైద్య ఖర్చులు వగైరా చేరి యుండలేదు. ఉత్పత్తిదార్లయిదార్థ పరిస్థితులు ఇలా ఉండగా, అపార పదార్థములు కొనుగోలుదార్లు క్షేమదృష్ట్యా గ్రేతర్సన భర్జనతో ఆఖరుకు బస్తా 1 కి 27రూ రూపాయలు (75 కి. గ్రాం.) ధర కళ్లం వద్ద ఉండాలని మహాసభవారు తీర్మానించిరి. మహాసభ నిర్ణయం ప్రకారంగాక మార్కెటు రేటు కాకుండ ఏ అవార ప్రకారం ఏ ధాన్యం రూ 16 నుండి 21 రూపాయి ధర ప్రకారం నిర్బంధ సేకరణ ధాన్యమునకు ధర నిర్ణయించిరో తెలియకున్నది. అంటె రైతులను కుటుంబ ఖర్చులు, ఉత్పత్తి ఖర్చులు కూడా నష్టపడి ప్రభుత్వానికి ఖ్వానిని శాసించుచున్నాడని తెలియుచున్నది. ఒక నైపున అధిక ఉత్పత్తి కావాలని చెప్పుచూ, నష్టం మీద నిర్బంధ ధాన్య సేకరణ జరుపుటకు నిర్ణయించుట, అధిక ఉత్పత్తిని ప్రోత్సహించుటయా, నిరుత్సాహ పరచుటయా!

సేకరణ చిక్కులు

రైతు అనేక విత్తనాలు వేసి పండించుకున్నాడు. ఏ ధాన్యం ఇవ్వాలి! గ్రామ ఉద్యోగులు అసామీవారీ లేబుల తయారుచేసి ఎ 1 కి రెండు బస్తాలు ఇవ్వాలంటారు. ఆ రైతుకు ఎంత పండు పండినది. ఇవ్వగలడా లేడా అనే విషయం ప్రభుత్వం పాటిస్తుందా! నిర్బంధమె గదా! ప్రతి రైతు ఇంటి మీదకు ఉద్యోగుల స్వైర విహారం బెదరింపులు తప్పవుగదా!

ఈ సంవత్సరం ప్రకృతి సహాయం లేకనూ, పీ. డబ్లు. డి. వారి దయలేకనూ, పంట కాల్వల, తూములు మొదలే భూములు బారై 15 వరకు వేసినవి మాత్రం పండినవి. దరిమిలా వేసిన నాట్లు, తెగుళ్లవల్ల, నీరు అందక, పెరుగక, అఖరుకు సమిలక పల్ల పూర్తిగా నష్టమై పెట్టుబడికి కూడా నష్టం వచ్చిన విస్తీర్ణం సగం పైగా ఉండును. ఎ 1 కి ½ బస్తా నుండి 5 బస్తాల వరకు మాత్రమె పండిన భాగం చాలా ఉన్నది. సగు లేక ఎకరం ప్రకారం ఎ 1 కి 2 బస్తాలు ఇవ్వాలంటే, అసలు పండని రైతులు ఎలా ఇవ్వగలరు. పండలేదని తెలుపుకొనుటకు రైతులు సకాలంలో ప్రోత్సహింపబడలేదు. మంక ప్రాంతాలు మినహా మిగతా భూములు నష్టపడినా, చూడ పండిన, రిమిషన్ ఇవ్వవలసిన పనిలేదని అధికారులు లిఖిత రూపంలో, ఇస్తు రిమిషన్ సాంచే అవకాశం కూడా రైతుకు పోయినది. ఇది రైతులకు ప్రభుత్వ ధాన్య సేకరణ ఉద్యోగులకు సమస్యేకదా! ప్రభుత్వ నిర్ణయప్రకారం యావరేజ్ ఎ. కి 2 బస్తాల సేకరణ విషయమై పండినవారి మండి సేకరణ ధాన్యం పెంచవలసిన అగత్యం ఏర్పడి ఇచ్చేవారికి బాధాకరమైన సమస్య గదా!

ఈ చిక్కులతోపాటు రైతులు ఇవ్వవలసిన ధాన్యమునకు డబ్బు ఎన్నాళ్లలో ముట్టుతుంది. ఎన్నాళ్లు తిరుగాలి. ఎందరిని ఆశ్రయించాలి. ఎన్నో వ్యయ ప్రయాసలు పడాలి. సేకరణ ఉద్యోగుల దయా దాక్షిణ్యాలకు, ఆశ్రిత పక్షపాతాలకు, బెదరింపులకు, రైతులనుండి ధాన్యరైగో, రైతు యుకరము పరిదుపాయిలు సమ్మతపడవలసిన పరిస్థితులు ప్రభుత్వము లగును. అన్యాయము యొక్క వేయబడు ఆ, మాటికి

ఈ సంవత్సరము ఖర్చు పంటలు చాల వచ్చితున్నై తెలిసిన విషయము. గొనుట వేయుట వలన దిగుబడి మన్నది. భూదేవి యొక్క పెరుగుల యాకలి తీర్చుటకే గ్రామ్ దగుచున్నాడు. భూసమస్యలుండుటచే, అవర ధాన్య పద్ధతి రాబడి తగ్గిపోయినది. ఖర్చులు మితిమీరినది. ఈ స్థితిలో ప్రభుత్వ రైతులపై అదనపు భారము వేయుట ఉద్యోగులని మనసు లేయుచున్నాను.

ఈ విషయంలో మరియొక అన్యాయము జరుగ వమ్మురు లోనును. భూములను కౌలు చ్చిన భూస్వాముల్లకును కౌలు ధాన్యమును వసులు చేసికొని అమ్ముకొని పోవుచున్నారు. అట్లకౌలు భూముల ధాన్యము గూడ వ్యవసాయ దారులనుండి రాబట్టుకొన జాలిన మరింత అన్యాయమగును. రైతులకు మిగులునదే తక్కువ అట్టిలో ఈ అదనపు ధాన్యమును వారెట్లియ్యగలరు.

అయివారు యిరవములలోపు వ్యవసాయదారులు బుణములు తీర్చుటకు తమ ధాన్యమును చాలవరకు త్వరలోనే అమ్మివేయుదురు. భోజనమునకు సరిపడు ధాన్యము మాత్ర ముంచుకొనెదరు. ఈ వల్ల ధాన్యమును ప్రభుత్వము తీసుకొనిన వారి గతి యేమి? గాన ఈ విషయముల పరిశీలించి, చిన్న రైతుల నుండి నిర్బంధముగా ధాన్యమును తీసుకొను పద్ధతిని విరమింప గోరుదును—

మరియు ప్రభుత్వము ధాన్యమును వసులు చేయుటకు ప్రత్యేక నిబంధనలు చేయవలసియుండును. అందుకగు వ్యయము అత్యధికముగా నుండును. అందుచే నీ పద్ధతి వస్తువు రాబడి తగ్గి పోయినది. ఇదంతా కలుగు నష్టమును, అనవసర వ్యయమును, వృద్ధి చేయునే గాని, ఇందువలన కలుగు లాభముగాని ప్రజాసౌకర్యము గాని యుండదని తలంచుచున్నాను.

ఘట్టి లక్ష్మీ నరసింహం.

లేఖలు

గుంటూరుజిల్లాలో బి. ఇడి. ఉపాధ్యాయులు

అయ్యా, గుంటూరు జిల్లా పరిషత్ ఏప్రిల్ మాసములో ప్రవేటుచదివేరిగా 1963 వ సంవత్సరములో బి. ఇడి. ట్రైనింగులోవున్న అధ్యర్థులగూడా ఉద్యోగములకు దరఖాస్తులను పంపుకొని, జూలై మాసములో వరిపిన ఇంటర్వ్యూకు హాజరైరి. అందు ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఇంటర్వ్యూ జరిపి ఆగస్టుమాసములో ఉద్యోగములందు నియమించిరి. అందు నియమించబడినవారిలో కొందరికి రూ. 145 లు బేసిక్, వేతనముగాను, రూ. 10 లు కరువు భత్యముగాను చేసి, మొత్తము రూ. 155 వేతనమును నియమించిరి. అదే ఇంటర్వ్యూలో పెల్కు చేయబడిన 1963 వ సంవత్సరం ఏప్రిల్ మాసములో ఉత్తీర్ణులైన బి. ఇడి. ఉపాధ్యాయులకు రూ. 130 బేసిక్ వేతనముగను, రు. 10—కరువు భత్యముగను నియమించి మొత్తం రు. 140 వేతనమును నియమించిరి. ఒకే డిగ్రీ పొందిన ఉపాధ్యాయులకు వేతనమునందు రు. 15 భేదమును కల్గించిరి. గవర్నమెంటువారి ఉత్తర్వు నెం. 1182 (పాఠశాల, బి. ఇడి. పొందిన ఉపాధ్యాయులందరు, రు. 155 ల వేతనమునకు అర్హులు. కాని ఈ పరిషత్‌నందు మాత్రము ఆటి పద్ధతి కనుపించకపోగా, రూ. 140 వేతనమును పొందుచున్న

సప్తమనౌకాదళం భారత్ కేటాయింపు తెలిపే ప్రణాళిక సృష్టీకరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 19: ప్రస్తుతానికి తమ సప్తమ నౌకాదళానికి [illegible] నౌకలను సంపాలని అమెరికా ప్రభుత్వం [illegible], మనము చెప్పవలసినది ఏమిటో ప్రధాన [illegible] లో వివరం చేశారు. "భారత ప్రాంతియు [illegible] అనాలు యిసరి జేశాలు నౌకలు రాదరిగా హాను [illegible] అన్నాము. అందుకు అధిక్షేపణ [illegible] నున్నాము.

అమెరికా సప్తమ నౌకాదళ విహారం, హిందూమహాసముద్రం వరకు విస్తరించబడి ఉన్నదన్న వదంతికావార్తలను, వాటిపై భారత ప్రభుత్వవైఖరిని, శ్రీ నాథ్‌పాయ్ [illegible] నకు, ప్రధానమంత్రి దృష్టికి తెచ్చినప్పుడు, ప్రశ్నలకు జవాబిస్తూ శ్రీ నెహ్రూ పైవిధంగా తెలియజేశారు. అలాంటి విషయాలలో నిరసన తెలపటం ప్రభుత్వ విధానం కాదన్నారు.

మనకు పొరుగున్న దేశాలు జరిగిలేటప్పుడు అధిక్షేపణ తెలుపుతాము. లేకపోతే తెలపేది లేదు" అని ప్రధాని స్పష్టం చేశారు.

ఈ విషయమై ప్రభుత్వానికి సమాచార మేమీ తెలియదనీ, ఏ సమయంలోను, అమెరికా ప్రభుత్వం తమతో సంప్రదించి పుండలేదనీ ఆయన తెలిపారు.

దీనిని గురించి ఆ ప్రాంతంలోని దేశాలు ఆందోళన చెందవలసిన అవసరం లేదనే తాను భావిస్తున్నానన్నారు. వాటిలో చాలా భాగం, కొద్దో గొప్పో అమెరికా మిత్రకోటిలోనివేనని, దానిని గురించి కొందరు స్వల్పంగా భయపడ వచ్చునని ప్రధాని చెప్పారు.

"అమెరికన్ సేనాని జనరల్ మాక్స్‌వెల్ టేయిలర్, నన్ను కలుసుకున్నప్పుడు ఆయన యీ సంగతి ప్రస్తావించలేదు. మేము ఒకే ఆర గంటసేపు మాట్లాడుకున్నాము ఆయన వెళ్లేటప్పుడు 'మీ పత్రికలనిండా యీ విషయమే ఉన్నట్లుంది" అన్నారు. దీనిపై తుది నిర్ణయం జరుగలేదు. సప్తమ నౌకా దళంలోని కొన్ని ఓడలు యీ జలాల్లోకి వస్తాయనీ, అవి అధికారికంగూడా వెళ్లి విహరించవచ్చునని తెలుస్తున్నది. అవి మన రేవులవద్దనాలకుగాని ప్రాంతీయ సముద్రజలాల్లోకిగాని రావటాన్ని గురించి ఆయన ఏమీ చెప్పలేదు." అని శ్రీ నెహ్రూ తెలియజేశారు.

తా మక్కడ వున్నామని మనకు తెలియ జెప్పటానికే వారి పని చేస్తున్నట్లు భావించ వలసి వుంటుందని, శ్రీమతి రేణూచక్రవర్తి ప్రశ్నకు ప్రధాని జవాబిచ్చారు.

భారతదేశంనుంచి మెల్లేటప్పుడు జనరల్ టేయిలర్ చేసిన ఒక ప్రకటనపట్టి విమాన వాహకనౌక ఒకటి, కొన్ని డిస్ట్రాయర్లలోను, ఒక తైలవాహక నౌకలోను ఒకటి రెండు మాసాల్లో హిందూమహా సముద్రంలోకి రావచ్చునని తాను గ్రహించానన్నారు.

హిందూ మహా సముద్రంలో అమెరికా సప్తమ నౌకాదళాల ఉనికి, అవి, చైనా సైనికదండయాత్రను విస్తరణవాదాన్ని అరికట్టటంలో తోడ్పడటానికి సంబంధం ఉన్నట్లు తాను భావించటంలేదని శ్రీ జి.జి. స్వెల్ అడిగిన ప్రశ్నకు ప్రధాని ప్రత్యుత్తరమిచ్చారు.

ఈ అంశంపై వివరణను కోరలేదంటూ ఆ నౌకలు ఒక్క పర్యాయంమాత్రం యిక్కడికి వస్తాయనీ, ముందు ముందు అని ఏమిటేపేది తనకు తెలియదనీ శ్రీ భగవత్‌ఝా లజాత్‌కు ప్రధాని తెలియజేశారు.

సప్తమ నౌకాదళ పథకం భారత్ సార్వభౌమాధికారానికి దెబ్బ

—ప్రావదా విమర్శ

మాస్కో, డిసెంబర్ 20:—అమెరికా సప్తమ నౌకాదళ చర్యలను హిందూ మహాసముద్రానికి విస్తరింపజేయాలన్న అమెరికా ప్రతిపాదనపై 'ప్రావదా' అందోళన వ్యక్తం చేసింది. ఈ చర్య భారతదేశాన్ని అణ్వస్త్ర యుద్ధ మండలంలోకి లాగుతుందని గూడా ఆ పత్రిక పేర్కొన్నది.

అమెరికా ప్రతిపాదనపై భారత్ పత్రికలలో చెలరేగిన విమర్శలను, ప్రస్తావించి, అమెరికా సైనిక కార్యక్రమం తలపెట్టిన యీ కొత్త చర్య, ఆగ్నేయాసియా దేశాలను తటస్థ విధానానికి దూరంచేసి, పాశ్చాత్య సైనిక కూటాలవైపు నెట్టటానికి పట్టిడి తెచ్చే యత్నమని ప్రావదా తెలిపింది.

భారత పత్రికల్లో వచ్చిన అనేక ప్రకటనలను బట్టి, యీ అమెరికన్ తంత్రం, భారత సార్వభౌమాధికారాన్ని ఉల్లంఘించేదిగా అభివర్ణితమైనదని శ్రీ ఎన్.పద్మనాభోవ్ వ్రాసిన ఒక వ్యాసంలో సోవియట్ పత్రిక విమర్శించింది.

డా॥ సుకర్నో ఆరోపణ

జకార్తా, డిశంబరు 19: సప్తమ నౌకాబలం సంచార క్షేత్రాన్ని విస్తరిస్తూ, మలేషియాతో ఇండోనేషియారావున్న తగాదానుంచి అమ్మ నిరుత్సాహ పరుద్దామని అమెరికా చూస్తున్నట్లు డా. సుకర్నో నేడు ఒక ఆరోపణ చేశారు.

"అమెరికా నౌకాబలాలు ఒకటికాదు, పది వచ్చినా మమ్మల్ని ఏమీ చేయలేవు" అని ఆయన అన్నారు.

జుల్‌కం, కెరియా, లావోస్, కంబోడియాలో తాము పొందిన అనుభవాలను గుణపాఠాలను అమెరికా నేర్చుకోవాలి అనిగూడా డా. సుకర్నో హెచ్చరించారు.

కరువుభత్యం పెంపుకు ప్రభుత్వోద్యోగుల ఆందోళన

హైదరాబాదు, డిసెంబరు 19. రూల్ నెంబరు [illegible] కరువుభత్యాన్ని పెంచాలని కోరుతూ, ఆ విషయమై ప్రభుత్వంపై వత్తిడి తేవటానికి నేడు 3000-4000 మధ్య సంఖ్యలో కేంద్రప్రభుత్వోద్యోగులు పార్లమెంటుభవనం ఎదురుగా ప్రదర్శన జరిపారు.

తర్వాత వారు ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ఇంటికి వెళ్లారు. కాని ఆయన ఇంట్లో లేరు. కాస్సేపటికి ఆయన వీధిలో నుంచి కారులో వస్తూ వుండడం చూసి ప్రదర్శకులు ఆయన కారును ఆపివేశారు. శ్రీ టి. టి. కృష్ణమాచారి కారునుండి దిగి వారినుద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం వారి కోర్కెలను గుర్తించిందని, వస్తుతం వాటివిషయమే పరిశీలిస్తున్నదని చెప్పారు. ప్రదర్శకులు ఆయనకు ఒక విజ్ఞప్తిపత్రాన్ని సమర్పించి శాంతియుతంగా వెళ్ళిపోయారు.

అగ్నిప్రమాదంలో బాలుని మరణం

హైదరాబాద్, డిసెంబర్ 20: విశాఖపట్నంజిల్లా, అమ్మవేటగ్రామంలో ప్రమాదవశాత్తు పూరిపాక అంటుకొని 9 సంవత్సరాల బాయిడు మరణించినట్లు తెలుస్తున్నది.

బికనీర్‌లో హర్తాళ్

వైద్య విద్యార్థులపై పోలీసుల లాఠీ ప్రయోగం

బికనీర్: డిశం 19: బుధవారం రాత్రి రెండు గంటలకు జైలుగేటుకు వెలుపల పోలీసులు సర్దార్ పటేల్ వైద్యకళాశాల విద్యార్థులపై లాఠీ ప్రయోగం జరిపినందుకు సానుభూతిగా నేడు బికనీర్ నగరమంతటా హర్తాళ్ పాటింపబడింది.

నిరాహారదీక్ష సాగిస్తున్న ఇద్దరు విద్యార్థులను జైలునుండి ఆస్పత్రికి తీసుకుని వెళ్లటానికి అంబులెన్సును తీసుకురావటంతో విద్యార్థి ప్రదర్శకులు, పోలీసులమధ్య సంఘర్షణ జరిగింది. విద్యార్థులు కళాశాల ప్రిన్సిపాల్‌పై కొన్ని ఆరోపణలుచేస్తూ అయనను తొలగించాలని కోరుతున్నారు. పోలీసులు కొందమందిని అరెస్టు చేసియున్నారు.

బికనీర్ జైల్లో నిరాహారదీక్ష సాగిస్తున్న ముగ్గురు విద్యార్థులను ఆస్పత్రికి తీసుకుని వెళ్లటానికి ప్రయత్నించారు కాని వారు వప్పుకోలేదు. వారిలో జైల్లోనే నిరాహారదీక్షను సాగిస్తున్నారు.

నిన్న పోలీసులు అరెస్టు చేసిన వారిలో నలుగురు విద్యార్థినులు ఉన్నారు.

విద్యార్థుల కార్యవరణ సంఘం కళాశాల అధికారుల మధ్య సంప్రతింపులు విఫలమైన ఫలితంగా ఈఅరెస్టులు జరిగాయి.

జైలు వెలుపల విద్యార్థులు బైఠాయింపు సమ్మె జరపటంతో నిన్నరాత్రి జిల్లా మేజిస్ట్రేటు, పోలీసు డి. ఐ. జి. బికనీరు, జైలు ఆవరణలోనే ఉండిపోవలసి వచ్చింది. సాయుధ పోలీసులు నగరమంతటా గస్తీ తిరుగుతున్నారు.

ప్రారంభంలో 5000 పైచిలుకు విద్యార్థులు, ప్రజలు పురవీధులగుండా ఊరేగింపు జరిపారు. ఆ తర్వాత ఒక సమావేశం జరిగింది. అందులో కాంగ్రెసు నాయకులు తప్ప తతిమా అన్ని పార్టీల నాయకులు ప్రసంగించారు.

సత్యాగ్రహం జరుపుతున్న విద్యార్థినులలో జాపీనుపై విడుదలైన ఒకామె జైల్లో తన అనుభవాలను నివేదిస్తూ ఉండగా కొందరు కలెక్టరు కార్యాలయంపై రాళ్లు రువ్వారు. పోలీసు శకటాలను పొడుచేశారు. సామాన్లను కాల్చివేశారు.

శ్రీ దవార్ నియామకం

బెంగుళూరు, డిశంబర్ 20: కీ. శే. సర్దార్ పణిక్కర్‌స్థానే మైసూరు విశ్వవిద్యాలయం తాత్కాలిక ఉపాధ్యక్షులుగా శ్రీ డి. జె. దవార్ నియమితులయ్యారు. (స్వ. వి.)



శ్రీ మొరార్జీదేశాయ్ డిశంబరు 17-వ తేదీన ఢిల్లీలో "భారత సమైక్యత-సమీకరణ" అనే అంశంమీద సర్దార్ పటేల్ స్మారకోపన్యాసాలలో (1963) తొలిప్రసంగం చేశారు.

రాజధాని వార్తలు

కోకా సుబ్బారావు పటం

తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిచే ఆవిష్కరణ

హైదరాబాద్, డిసెంబర్ 19: నిన్న సాయంత్రం తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. సత్యనారాయణరాజు న్యాయవాదులసంఘం ఆవరణలో సుప్రీం కోర్టు న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావు చిత్రపటమును ఆవిష్కరించారు.

శ్రీ సుబ్బారావు, వివరిలమైన కృషి, ఏకాగ్రత, విస్పష్టమైన వివరణల ద్వారా న్యాయమూర్తుల న్యాయవాదుల ప్రశంసలందుకోగలిగారని ఈ సందర్భమున మాట్లాడుతూ ప్రధాన న్యాయమూర్తి శ్రీ రాజు అన్నారు.

శ్రీ సత్యనారాయణరాజు ఇలా చెప్పారు: "వృత్తిలో, శ్రీసుబ్బారావులతిశ్రేష్ఠంగా పైకి వచ్చారు. 45 వ ఏటనే మద్రాస్ హైకోర్టులో న్యాయమూర్తిగా నియుక్తులైనారు. ఆంధ్రరాష్ట్రము ఏర్పడినప్పుడు ఆంధ్ర హైకోర్టు స్థాపనకు సంబంధించిన క్లిష్ట సమస్యల పరిష్కారమునకు ప్రత్యేకోద్యోగిగా నియమించబడ్డారు. 1954 జూలై 5 న ఆంధ్రహైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణస్వీకారము చేశారు. ఆ తేదీ ఈ న్యాయస్థానము చరిత్రలో చిరస్మరణీయముగా వుండగలదు. త్రాడు బొంగరంలేకుండా ప్రారంభమైన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కొద్దిసంవత్సరాల్లో సుస్థిరమై సంప్రదాయాలను ఏర్పరచుకోగలిగింది. శ్రీసు బ్బారావు ను ఆంధ్ర హైకోర్టు నిర్మాతలని అనాలి. దేశములోని ఉత్తమ న్యాయస్థానాలలో నొకటిగా ఈకోర్టును రూపొందించుటకు లయన చేసినకృషికి తరతరాలుగా న్యాయవాదులు, న్యాయమూర్తులు కృతజ్ఞతతో వుండగలరు.

శ్రీ సుబ్బారావుగారి తీర్పుల్లో దూరదృష్టి, నిష్పక్షపాతము కనిపిస్తుంది. తమ ఉన్నతపదవి విధులను నిష్కర్షగా, స్వతంత్రముగా నిర్వహించారు. రాజ్యాంగములోని ప్రాథమిక సూత్రాలలో గాఢమైన విశ్వాసముతో వానిని సరళముగా నిర్వచనము చేయాలనేది వారి అభిప్రాయం.'

శ్రీ సుబ్బారావు చిత్రపటమును ప్రఖ్యాత చిత్రకారుడు శ్రీ ఎస్. యస్. చామకూర్ చిత్రించారు. సంఘం అధ్యక్షుడు శ్రీ బి. మధ్రబ్రహ్మణ్యం. పుష్పవానికి అధ్యక్షత వహించారు. శ్రీ పి. ఎ. చౌదరి స్వాగతమిచ్చారు. కార్యదర్శి శ్రీ పి. సత్యనారాయణ వందన సమర్పణచేశారు.

మధిర తాలూకాలో ప్రాజక్టులు

వర్తమాన ప్రణాళికలో రు 32 లక్షలు కేటాయింపు

హైదరాబాద్, డిశంబరు 18: మధిర తాలూకాలోని కొన్నిప్రాజక్టులకు వర్తమాన పంచవర్ష ప్రణాళికలో రు 31.68 లక్షలు కేటాయించారు.

పాలంవాగుప్రాజక్టుకు రు 4.65 లక్షలు కట్టలేరుఆనకట్టకు రు 8.96లక్షలు చింతలచెరువు ప్రాజక్టుకు రు 7.42 లక్షలు, మాటూరు ఆనకట్టకు రు 1.8 లక్షలు, లక్ష్మీపూర్ ఆనకట్టకు రు 9.57 లక్షలు మంజూరు అయినట్లు, 1964-65 కు తెలంగాణా ప్రాంతీయ సంఘంనుండి ధనము కేటాయించినట్లు ఖమ్మంజిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ బలగం వెంకటరావు చెప్పారు.

ఇదిగాక ప్రాంతీయసంఘం పీ.డబ్ల్యు.డి. తరఫున రోడ్ల నిర్మాణమునకు రు 22 లక్షలు మంజూరుచేశారు.

అశ్వారావుపేటనుండి బూర్గుంపాడుకు రోడ్డువేయడానికి రు 5 లక్షలు, దమ్మపేటనుండి పాల్వంచకు రు 4.5 లక్షలు, ఏటూరు నగరంనుండి బూర్గుంపాడుకు రు 5 లక్షలు, రెబ్బవరంనుండి గన్నవరమోర్డుకు రు 1 లక్ష, సిరిపురంకు పీ.డబ్ల్యుడి రోడ్డుకు రు 50 వేలు మంజూరుచేశారు.

ఖమ్మంలో లెవల్‌క్రాసింగ్‌దగ్గర వీరవరం బ్రిడ్జి నిర్మాణమునకు రు 6 లక్షలు మంజూరు చేశారు.

సమ్మెలతో ఏమీ సాధించలేరు

కార్మికులకు మంత్రి శ్రీ ఆలపాటి ఉద్బోధ

తెనాలి, డిశంబరు 20: సమ్మెలు చేయడంద్వారా కార్మికులు ఏమీ సాధించలేరు తమ కోర్కెలు తీర్చుకోవడానికి కార్మికులు ప్రభుత్వంతో సహకరించాలి. అని మున్సిపల్ పరిపాలన శాఖమంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య ఉద్బోధించారు.

గత మంగళవారం ఇక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ మున్సిపల్, మరియు లోకల్‌బోర్డుల తాలూకు జాతీయకార్మికుల యూనియన్ తృతీయ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ, వ్యక్తులకు, లయా తరగతులకు మధ్యవున్న అసమానతలను తొలగించేందుకు ప్రభుత్వము చేస్తున్న కృషిని మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య వివరించారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన కార్మిక శాఖమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి అధ్యక్షోపన్యాసమిస్తూ, తమ పార్టీ విధానాలను అమలు జరపడంద్వారా ప్రజలకు సాంఘిక న్యాయాన్ని సమకూర్చడమె ప్రభుత్వ లక్ష్యమని, క్రమంగా పరిశ్రమ పట్టణములో 'డ్రెయినేజి' సమస్యలు పరిష్కారం చేయడంద్వారా 'పేటీపని' లేకుండా చేసేందుకు ప్రభుత్వము ప్రయత్నిస్తున్నదని అన్నారు:

పంచాయతీ అధ్యక్షుని తొలగింపు

హైదరాబాద్, డిసెంబర్ 19: శ్రీ ఎం. జగన్నాథమును డిసెంబరు 25 నుండి విశాఖపట్నంజిల్లా, పట్టపరంజిల్లాకులో పాపాయశాంతపురం పంచాయతీ అధ్యక్షపదవినుండి తీసివేయాలని విశాఖపట్నం రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ ఉత్తర్వు చేశారు.

ఇండోనేసియాకు ఆయుధాల అమ్మకం

ఫ్రాన్సుచే నిర్బంధాలు విధింపు

హాంకాంగ్, డిశంబర్ 18: ఇండోనేషియాకు ఆయుధాలు, మందుగుండు సామగ్రుల అమ్మకంపై ఫ్రాన్సునిర్బంధాలు విధించినట్లు మలేషియాలోని ఫ్రెంచి రాయబారి శ్రీ పియర్ ఆంథోనియా నేడు ప్రకటించారు.

మలేషియా ప్రధాని శ్రీ తుంకు రహ్మాన్ ఆభ్యర్థనపై ఈ నిర్బంధాలు విధించడం జరిగిందనిగూడా ఆయన వెల్లడిచేశారు.

టిటాఘర్‌లో పొట్టిశ్రీరాములు వర్ధంతి

టిటాఘర్, డిసెంబర్ 16: స్థానిక ఆంధ్ర జనసేవాసంఘ నిలయంలో నిన్న నిక్కడ కెల్విన్ ఆంధ్ర పాఠశాలా బాలబాలలు, ఉపాధ్యాయులు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములుగారి 11-వ వర్ధంతి సందర్భమున ఆ మహాత్మునికి భక్తి శ్రద్ధాంజలులు సమర్పించారు. అమరజీవి చిత్రపటమును పూదీ సూత్రమాలికతో అలంకరించారు.

కుమారీమణులు రాజ్యలక్ష్మి, లక్ష్మీకాంత, పద్మావతులు "ఆంధ్రరాష్ట్ర ప్రాప్తికొఱకై ..." అనుగేయాన్ని శ్రావ్యకంఠాలతో ఆలపించి, అమరజీవి త్యాగశక్తిని కీర్తించారు. చిరంజీవులు కాశీనాథ్, ఈశ్వరనాథులు శ్రీరాములు చిత్రపటానికి పుష్పగుచ్ఛాలు సమర్పించారు.

భారతచరిత్రలో ఆదర్శ త్యాగమయ జీవనానికి, అమోఘ సాహిత్యానికి ఆదర్శప్రాయులైన మహాపురుషులు ఆధునికయుగంలో గాంధి మహాత్ముడు, శ్రీ పొట్టి శ్రీరాములు—ఇరువురే నని, వారిని భక్తి ప్రపత్తులతో ఆరాధించి, వారి సందేశాలను అనుష్ఠించడంవల్ల ఏ జాతికైనా శాంతి బలాభ్యుదయాలు సమకూరగలవని ఆంధ్రసాహితీ ప్రచారసభ సభాపతి శ్రీ విశ్వనాథకవిగారు ఉద్బోధించారు.

(ఒ. వి.)

నేషనల్ డెమోక్రటిక్‌పార్టీ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం బుధవారంనాడు ఆర్. టి. వి. ఆర్. ఆర్. స్త్రీల కళాశాల ప్లానింగ్ ఫోరంలో ఉపన్యసించారు. ఫోరం అధ్యక్షురాలు కుమారి కనకదుర్గ శ్రీ తెన్నేటి సభ్యులకు పరిచయం చేశారు. శ్రీ తెన్నేటి విశ్వనాథం స్వాతంత్ర్య పోరాటము, రాష్ట్ర శాసనసభ నిర్వహణలుగూర్చి మాట్లాడారు. వివిధ సమస్యలవల్ల నిర్మాణాత్మకమైన విమర్శలను అలవరచుకోవలసిందిగా సలహా ఇచ్చారు.

* * *

శ్రీ ఎ. వెంకటసుబ్బారెడ్డిని డిసెంబరు 20 నుండి తూర్పుగోదావరి పంచాయతీ అధ్యక్ష పదవినుండి తొలగించాలని చంద్రగిరి సబ్‌డివిజనల్ ఆఫీసరు ఆదేశించారు.

బెల్లం ఎగుమతి పర్మిట్లు

ప్రతినెలా 15 వరకు దరఖాస్తులకు వ్యవధి

హైదరాబాద్, డిసెంబరు 18: అక్టోబరు నెలవరకు బెల్లం ఎగుమతి పర్మిట్ల కోసము దరఖాస్తులను హైదరాబాద్‌జిల్లా కలెక్టరు ప్రతినెలా 15 వ తేదిలోగా పంపుకోవాలని ప్రకటించబడింది.

దరఖాస్తులో సరుకు పంపేవారి పేరు, చిరునామా, 1961 నవంబరునుండి 1963 అక్టోబరువరకు వెలవారీగా ఎగుమతిచేసిన సరుకు వివరాలు, స్థానిక అధికారులచేత ధృవపరిపించి పంపాలి. 1663 సంవత్సరపు బెల్లం కంట్రోలు వుత్తర్వు జారీఅయిన నాటికి ఎగుమతి వ్యాపారంలో వున్నవారిని మాత్రమే 'పరిగణింపబడిన వర్తకులుగా' గుర్తిస్తారు.

విద్యుత్ వాడకంలో లఘుపరిశ్రమలకు సౌకర్యం

సబ్సిడీ పథకమునకు రాష్ట్రప్రభుత్వం మంజూరు

హైదరాబాద్, డిసెంబర్ 17: అఖిల భారత లఘుపరిశ్రమల మండలి సిఫార్సులననుసరించి రాష్ట్రప్రభుత్వము, 20 హార్స్ పవర్‌కు మించని విద్యుచ్ఛక్తి వాడకముగల లఘుపరిశ్రమల కేంద్రాలకు విద్యుత్ సబ్సిడీ పథకమును మంజూరుచేశారు. ఈ సబ్సిడీ పరిశ్రమ చెల్లించే వాస్తవరేటుకు కె. డబ్ల్యు. హెచ్‌కి 9 నయాపైసలకు (కె. డబ్ల్యు. హెచ్ 9 నయాపైసలకు లోబడి) వున్నచోట సబ్సిడీగా చెల్లిస్తారు. ఇంజినీరింగ్, ఎలెక్ట్రికల్సు, కొయ్యపనులు, గ్లాస్, ఎనామెల్సు, టిన్‌లు, కుండల పరిశ్రమలలాంటివి ఈ విద్యుత్ సబ్సిడీకి అర్హత గలిగివుంటాయి. ప్రారంభములో ఈ పథకమును మూడు సంవత్సరాలకు మంజూరుచేశారు. విద్యుచ్ఛక్తి వినియోగములో లఘుపరిశ్రమలకు ఇచ్చే ఈ సబ్సిడీని కేంద్రము, రాష్ట్రప్రభుత్వాలు చెరిసమానముగా భరిస్తాయి.

వస్తువులను ఈ సౌకర్యము ఎక్కువమందికి లాభించనందున దీనిని లఘుపరిశ్రమల రంగములోని అన్ని పరిశ్రమలకు వర్తింపజేసే విషయాన్ని, వివిధసాధక బాధకాలను దృష్టిలో వుంచుకొని ప్రభుత్వమువారు పరిశీలించగలరని తెలుస్తున్నది.

ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లి॥

స్థాపితము: 1911

రిజిస్టర్డు ఆఫీసు: మహాత్మాగాంధీ రోడ్, బాంబే-1.

ప్రైవేటు రంగములోని ఇండియన్ జాయింట్ స్టాక్ బ్యాంకులలోకెల్ల చాలా పెద్దది

అనుమతింపబడిన	మూలధనము	... రు. 6,30,72,700
చందావేయబడిన	మూలధనము	... రు. 5,78,22,700
చెల్లించబడిన	మూలధనము	... రు. 3,15,36,350
రిజర్వుఫండు మరియు యితర రిజర్వులు		రు. 4,77,57,322

డిపాజిట్లు మొత్తము: రు. 236 కోట్ల పైనగలదు

సర్ హోమి మోడి కే.బి.ఇ (ఛేర్మన్)
శ్రీ సి.హెచ్. భాభా (వైస్ ఛేర్మన్)
శ్రీ ధరంసే మూల్‌రాజ్ ఖటావ్
శ్రీ చిమన్‌లాల్ జాపాలాల్ పరీఖ్
సర్ జంషేట్ బీ జీజాభాయ్ బార్డ్
శ్రీ జయకృష్ణ హరివల్లభదాస్
శ్రీ షియవాక్స్ సోరాబ్జీఖంబాటా
శ్రీ నిత్యానంద్ మంగేష్‌వాగ్లే
నవాబ్ ప్రిన్స్‌ముకర్రమ్‌జా బహదర్
శ్రీ నారిమన్ కైఖుస్రూరరంజియా
శ్రీ అక్బర్ హైదరీ

శ్రీ ఎఫ్. సి. కూపర్, జనరల్ మేనేజర్.

ఇండియ, పాకిస్థాన్, ఇంగ్లాండునందు 360 బ్రాంచీలు, ఆఫీసులు గలవు.

సులభ పద్ధతిని కొత్త ఫార్గో కొనండి

కొత్త ఫార్గోలారీ వాహనములకొనేందుకు సుందరమ్ ఫైనాన్స్ లిమిటెడ్‌వారు రూ. 25 000/-లు వరకు ముదరాలిచ్చి సహకరిస్తారు. ఆ సొమ్ము 30 మాసాలలో చెల్లించవచ్చు. మొదటి చెల్లుబడి ఇన్‌వాయిసింగ్ తేదీనుంచి 60 దినాల తరువాత ప్రారంభమౌతుంది. మిగతా సొమ్ము 28 మాసవారీ వాయిదాలుగా చెల్లించవచ్చు. ఈ 60 దినాలగడువు ఒక అదనపు సౌకర్యము. ఇంతకుముందు ఇది 30 దినాలే ఉండేది.

ఇతర వివరాలకు వ్రాయండి:

టి.వి.సుందరమ్ అయ్యంగార్ & సన్స్ ప్రైవేట్ లిమిటెడ్
మధురై • తిరుచి • తిరునల్వేలి • పుదుక్కోట్టై • సేలం.
కోయంబత్తూరు • త్రివేంద్రమ్
సుందరమ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు • బెంగుళూరు.



IWT/TVS/F-2443

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - చిట్ టెండరు నోటీసు

విశాఖపట్టణం, మహారాణిపేట, పీ.డబ్ల్యు.డి. సూపరింటెండింగు యింజనీరు వారి కార్యాలయములో తేది 16-1-64 సా॥ 3 గంటలవరకు లాయిదగువ సదుపరించిన పనులకు సీలువేసిన టెండర్లు తీసుకొనబడును. మరియు ఆ దినమునే సా॥ 4 గంటలకు టెండర్లు దాఖలు చేసినవారి సమక్షమున సదరు టెండర్లు సూపరింటెండింగు ఇంజనీరుచే తెరువబడును.

వరుస నెం.	పని పేరు	టెండరు డిపాజిట్	అగ్రిమెంటు ఫారం	పనిపూర్తి చేయుటకు విధించిన కాలము	టెండరుఫారం ఖరీదు (అమ్మకపు పన్నులతో సహా)	టెండరుఫారములు అమ్మటకు విధించిన తేది	టెండరు ఫారములు అమ్మటకు ఆఖరు తేది	టెండరుఫారములు అమ్మ పీ.డబ్ల్యు.డి. డివిజన్ ఆఫీసు పేరు
		రు.			రు. న.పై			
1.	విశాఖపట్టణం జిల్లా, చింతపల్లి తాలూకా, బంగారమ్మపేట గ్రామంవద్ద నున్న కొండవాగునకు అడ్డంగా ఆనకట్టకట్టుట	3,600/-	౩-2	1 సం॥రము	8-16	7-1-64	13-1-64	విశాఖపట్నం డివిజను ఆఫీసు, విశాఖపట్నం-2
2.	విశాఖపట్టణం జిల్లా, పాడేరు తాలూకా, పరిబయాక్ గ్రామము వద్ద చిలికమామిడిగెడ్డకు అడ్డముగా ఆనకట్టకట్టుట	4,700/-	౩-2	1 సం॥రము	8-16	7-1-64	13-1-64	ఎగ్జిక్యూటివ్ యింజనీరు, ఎస్.ఐ. డివిజను విజయనగరము

పైన సదుపరించిన అన్ని పనులకు టెండరు ఫారములు, కార్యాలయములు పనిచేయు రోజులలో 11 గంటలనుండి 5 గంటలవరకు పైన సదుపరించిన తారీఖుల మధ్య పొందవచ్చును.

విశాఖపట్నం (ఆంధ్రప్రదేశ్)

(సం) యం.ఎ. ఖాదిర్,
సూపరింటెండింగ్ యింజనీరు.
వార్తేరు డివిజన్.

నాసర్‌కు వ్యతిరేకంగా బాత్ ప్రభుత్వానికి పాక్ సహాయం

ఇరాక్‌లోకరాచీఎత్తులఉదంతం: కుర్దిష్‌పత్రిక వెల్లడి

కైరో, డిసెంబరు 20: పాకిస్తాన్ ప్రభుత్వంఇరాక్‌లో నాసర్‌కు వ్యతిరేకులైన బాత్‌పార్టీవారు పదిపాలన సాగిస్తున్నప్పుడు సమృద్ధిగా మందుగుండు సామగ్రిని సరఫరా చేసిందని, ఫీల్డ్ మార్షల్ అబ్దుల్ సలాం అరీఫ్ ప్రభుత్వం రావటంతో సరఫరా నిలుపుదల చేయబడిందని ఇక్కడకు చేరిన అధికార వర్తమానం తెల్పుతున్నది.

కుర్దిష్ ఉద్యమం తాలూకు అధికారపత్రిక ఈ విషయాన్ని ధృవపరిచే సాక్ష్యాధారాలను ప్రకటించింది. బ్రా (ఇరాక్) రేవు అధికారులనుండి స్వాధీనం చేసుకున్న అధికార పత్రాన్ని ప్రకటించింది. అందులో పాకిస్తాన్ ఇరాక్‌కు ఆగస్టు 14 వ తేదీన 9000 రవుండ్లు తుపాకీ గుళ్లను పంపేటట్టు వెల్లడైంది. 3375 తుపాకీ గుళ్ళ పెట్టెలను రహస్య ఆదేశాలనుసరించి యుద్ధ పరికరాల నిల్వాగారంలో దాచిఉంచారు.

యెమెన్ ప్రభుత్వాన్ని బలపరుస్తూ యెమెన్ ఇమామ్‌పై పోరాటం సాగిస్తున్న సమైక్య అరబ్బు రిపబ్లిక్కు సైన్యాలకు వ్యతిరేకంగా ఇమామ్‌కు పాకిస్తాన్ ఆయుధ సహాయం చేస్తున్నదని శ్రీ నాసర్ ఇటీవల ఆరోపణ చేశారు.

అరబ్బు రిపబ్లిక్, సిరియా, ఇరాక్‌ల త్రైపాక్షిక ఒప్పందాన్ని విచ్ఛిన్నం చేయగోరి బాత్ ప్రభుత్వం ఆయుధాలను సమాయత్తం చేసుకుంటూ వచ్చిన విషయం ఇక్కడి అధికారులకు తెలుసును.

కుర్దులపై పోరాటానికి బాత్ ప్రభుత్వానికి సాయపడే ఉద్దేశంతో పాకిస్తాన్ ఆయుధాలను పంపిణీచ్చు ఈ పత్రిక 'తన సంపాదకీయంలో ఆరోపించింది. రక్షపాలాన్ని అవుచేయడానికి ప్రయత్నించాని, హింసాకాండలను ప్రేరేపించరాదని బోధించే ఖురాన్ మాటలను పాకిస్తాన్ మరువరాదని కోరింది.

రాజకీయబాధితులపై కార్పొరేషన్‌లో రగడ

ప్రతిపక్షసభ్యుల నిష్క్రమణ

హైదరాబాదు, డిశంబరు 20: రాజకీయ బాధితులకు సౌకర్యాలు కల్పించడంవిషయంలో కాంగ్రెస్‌పార్టీ వైఖరిపట్ల అసంతృప్తి ప్రకటిస్తూ హైదరాబాదు కార్పొరేషన్ సమావేశంనుంచి నిన్నపాయంత్రం ప్రతిపక్షసభ్యులు నిష్క్రమించారు.

మేయరు శ్రీ గుప్త సమావేశానికి అధ్యక్షతవహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ సభ్యుడు శ్రీ కే. వి. పండరీనాథ్ రాజకీయ బాధితులనుగురించి ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు. రాజకీయ బాధితులకు ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను పొందలేకపోయినవారు ఇంకా కొంతమంది వున్నారు గనుక, ఆ సౌకర్యాలను మరికొంతకాలం పొడిగించడం అవసరమని ఈ తీర్మానం ప్రభుత్వానికి సిఫార్సుచేస్తున్నది.

ఒది ప్రతిపక్షాలవారిని రెచ్చగొట్టింది. శ్రీ దేవేంద్రపురి.

గోస్వామి, శ్రీ జగ్జీవనప్రసాద్ జైస్వాల్‌లు కల్పించుకొని

ఆర్.టి.సి. పార్సెల్ సర్వీసు

26 నుండి మరికొన్ని పట్టణాలకు విస్తరణ

హైదరాబాద్, డిసెంబర్ 18: హైదరాబాద్-విజయవాడమధ్య గత నెల ప్రారంభమైన రాష్ట్రవిశేష పార్సెల్ సర్వీసును డిసెంబరు 26 నుండి మరికొన్ని ముఖ్యపట్టణాలకు విస్తరింపజేయాలని తోడ్పు రవాణా కార్పొరేషన్ నిశ్చయించింది.

నరసాపురం, తాడేపల్లిగూడెం, మచిలీపట్నం, నిజామాబాద్‌లలో ఈ కొత్త సౌకర్యమును ఏర్పాటు చేస్తారు. ఈ కేంద్రాలనుండి విజయవాడ, హైదరాబాద్‌లకు పార్సెల్సును పంపవచ్చును.

అగ్నిప్రమాదంలో ఇద్దరి మృతి

గిజిపల్లిలో దుస్సంఘటన

హైదరాబాద్, డిసెం 20: గుంటూరు జిల్లా; అచ్చంపేట పోలీసు అధికారక్షేత్రంలోని గజిపల్లిలో నదరాల కోటయ్య ఇంట్లో అగ్నిప్రమాదము సంభవించి ఒక బాలుడు, ఒక బాలిక కాలి చనిపోయినట్లు, మరొక స్త్రీ బాగా గాయపడినట్లు ఇక్కడికి అందిన వార్త మూలము ద్వారా తెలుస్తున్నది. రాత్రి 9 గంటలవేళ జరిగిన ఈ ప్రమాదములో కోటయ్య 9 సంవత్సరాల కొడుకు 5 సంవత్సరాల వయస్సు కూతురు చనిపోయారు. భార్య తీవ్రముగా గాయపడింది.

పోలెండుకు ఎగుమతుల వృద్ధి

ఐదేండ్ల వ్యాపార ఒప్పందంపై సంతకాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 18: పోలెండు భారత దేశాలు 5 సంవత్సరాలకు వర్తించే ఒక వ్యాపారపు ఒప్పందాన్ని నేడు చేసుకొన్నాయి. దీనివలన మనదేశం ఆదేశానికి ఎక్కువ, రకరకాల వస్తువులను ఎగుమతిచేసే అవకాశం కలుగుతున్నది.

వచ్చే యేడాది ఎగుమతుల విలువ 16 కోట్ల రూపాయలు వుంటుంది. ఇది ఈ సంవత్సరంకంటే 3 కోట్ల 50 లక్షలు ఎక్కువ. ఎగుమతి అయేవి: బట్టలు మిల్లు మరలు భాగాలు వగైరా, ఇంజనీరింగు వస్తువులు, యంత్ర పరికరాలు, డీజిల్ ఇంజన్లు వగైరా.

వరంగల్లు, హైదరాబాద్ ట్రయినింగ్ కళాశాలల్లోని బి. ఇ. డి. శిక్షణ పొందేవారికి జీతాలు మంజూరు చేయించాలని పంచాయతీ రాజ్యమండలి అధ్యక్షుడు శ్రీ జె. వెంగళరావు ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. అమ్మాం జిల్లా పరిషత్ కూడా ప్రభుత్వానికి ఇల్లాంటి విజ్ఞప్తి ముందే చేసింది.



అమెరికా సేనాపతులమండలి అధ్యక్షుడు జనరల్ మాక్స్‌వెల్ డి. టెయిలర్ ఈనెల 17-వ తేదీన ఢిల్లీలో ప్రధాని శ్రీ నెహ్రూను కలుసుకొని సమాలోచనలు కొనసాగించారు.

జంతు సంక్షేమంలో శిక్షణకోర్సు ప్రారంభం

బ్రిటిష్‌సంస్థచే సంచార చికిత్సాలయం బహూకరణ

మద్రాసు, డిసెంబరు19: భారతప్రభుత్వ జంతుసంక్షేమమండలి ఆధ్యర్యాన కార్యకర్తల శిక్షణకోర్సుకు నేడిక్కడ ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం ప్రారంభంచేశారు. అడయారులోని మండలి కార్యాలయ భవనంలో జరిగిన ఈ సభకు వందలు పురప్రముఖులు, జీవకారుణ్యవాదులు వచ్చారు.

ప్రారంభంలో 'కళాక్షేత్ర' విద్యార్థినులు ప్రార్థనగానంచేశారు. శ్రీమతి రుక్మిణీదేవి స్వాగతమిస్తూ జంతుసంక్షేమ ప్రాముఖ్యం వివరించారు. అని సుఖంగాను ఆనందంగాను వుండడంకంటె మానవులు కోరుకోవలసింది లేదని, ఉభయుల సుఖసంతోషాలు వేరు వేరు కాదని అన్నారు. మండలి స్థాపనకు దారితీసిన పరిస్థితులు వివరించారు. ఇటువంటిమండలి అధికారపూర్వకంగా ఏర్పాటయినది మనదేశంలోనేనని, ముందుండు జరుగనున్నకృషికి ఈ కోర్సు నాంది మాత్రమే నని అన్నారు. మండలికి నిధులు ఒక సమస్యగా వున్నదని, ప్రభుత్వం తగురీతిగా సహాయపడగలదని ఆశిస్తున్నామని చెప్పారు. ఇంగ్లండ్ నుంచి ఎంతో ఆసక్తితో వచ్చిన శ్రీ పెన్. ఇ. బ్రైవాటర్ దంపతులు ఈ రంగంలో గావించిన కృషిని అభినందించారు. మనదేశంనుంచి కవులను, కోతులను పట్టి ఎగుమతిచేయడంద్వారా కంటే ఇతర మార్గాలద్వారా విదేశీద్రవ్యం ఆర్జించడం మంచిదని తమ అభిప్రాయం వెల్లడించారు. ప్రస్తుతం ఈ కోర్సుకు 92 మంది విద్యార్థులు ఎన్నిక చేయబడినారని, వీరు దక్షిణాది రాష్ట్రాలు నాలుగింటినుంచి వచ్చారని తెలిపారు. బొంబాయి, కలకత్తా, ఢిల్లీలలో కూడా ఇట్టి కోర్సులు ఏర్పాటుకాగలవని సూచించారు.

ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం మాట్లాడుతూ జంతుసంక్షేమం పట్ల శ్రీమతి రుక్మిణీదేవి శ్రద్ధాసక్తులను అభినందించారు. చట్టరీత్యా ఒకమండలి అంటూ ఏర్పాటు కావడం హర్షించదగిన విషయమన్నారు. మద్రాసు రాష్ట్రంలో జంతుసంక్షేమం, వాటివట్ల నిర్దాక్షిణ్యతను నిరోధించడం, విషయమై జరుగుతున్న కృషిని అందరూ గమనిస్తూనే వున్నారని తెలిపారు. జంతువులను ప్రేమతో చూడలేనివారు మనుషులనే ప్రేమించలేరన్నారు. ప్రేమయే ధ్యేయమని చెప్పారు. ఈ రంగంలో వివిధ సంస్థల కార్యకలాపాలు సమన్వయపరచి, ఒకే లక్ష్యంతో తగుకార్యక్రమాన్ని రూపొందించాల్సిన అవసరత కలదని సూచించారు. ప్రజలు జంతువుల పట్ల తమబాధ్యతలనుగురించేట్లు చేయాలని కోరారు. ప్రభుత్వ సహాయం ఇట్టి ఉత్తమ కార్యకలాపాలకు ఎప్పుడూ లభిస్తూనేవుంటుందని హామీనిచ్చారు. ప్రజలు స్వచ్ఛందంగా విరాళాలతో ఈ సంస్థకు తోడ్పడాలని విజ్ఞప్తిచేశారు. జంతువులనుభారతదేశంలోచిరకాలంనుంచీ పవిత్రంగా ఎంచుతూనేవున్నారనిచెప్పుతూ అందుకు నిదర్శనంగా పోతున్నరుని మూషికం, పశ్చిమాన్నిమి వెమరి, పరమశివుని నంది, విష్ణువువాహనం గరుడపక్షి మున్నగువాటిని పేర్కొన్నారు. విద్యార్థులు చలామంది ఈ కోర్సులో చేరుతున్నందుకు హర్షం వెలిబుచ్చారు. ఇంగ్లండ్‌నుంచి వచ్చిన బ్రైవాటర్ దంపతులు కృతజ్ఞత వెల్లడించారు.

పిదప ఇంగ్లండ్‌లోని "బిడ్డర్ మిన్‌స్టర్" పట్టణాలోవున్న ఆర్. ఎస్. పి. సి. ఎ. శాఖతరఫున ఒక సంచార వైద్యశాలను శ్రీ బ్రైవాటర్ బహూకరించారు. ఆయనప్రసంగిస్తూ బ్రిటిష్ కామన్వెల్త్‌లో "రాయల్ సొసైటీ ఫర్ ది ప్రివెన్షన్ ఆఫ్ క్రూయల్టీ టు అనిమల్స్" ఒక్కటే జంతుసంక్షేమం పట్ల శ్రద్ధ వహిస్తున్నదన్నారు. బ్రిటన్‌లో దానికి శాఖలుకలవని చెప్పారు. బిడ్డర్‌మిన్‌స్టర్ పట్టణం చాలా చిన్నదనీ, ముఖ్యంగా వ్యాపారయిక్కమైనట్టిదని తెలిపి అచట జంతు సంక్షేమానికై జరిగేపనిని పేర్కొన్నారు. మనుష్యులను ఎలా అలక్ష్యం చేయలేమో అలాగే జంతువులనుగూడా నిర్లక్ష్యంగా చూడలేమన్నారు. మండలి లక్ష్యాలను ప్రశంసిస్తూ భారత్‌వంటి దేశాలలో ఈకృషి చాలా పెద్దఎత్తున జరగవలసి వుంటుందన్నారు. ఆ దేశంలోని సంస్థకు ప్రజలే విరాళాలిస్తారని, ప్రభుత్వవిభజనలేదని తెలియజేశారు. జంతువులను చంపడంలో బ్రిటన్‌లో వాటికి ఎటువంటి బాధ కలగనివ్వకుండ అధునాతనమయిన పద్ధతులను ఎలా ప్రయోగిస్తున్నదీ వివరించారు. మాంసాహారాన్ని తాము నిరసిస్తున్నామన్నారు. శ్రీమతి రుక్మిణీదేవి కూడా ఆ అభిప్రాయాన్నే వెల్లడించారు.

మండలి కార్యదర్శి శ్రీ శ్రీనివాసన్ వందన సమర్పణ చేశారు. జాతీయగీతంతో సభ ముగిసింది.

ఈ కోర్సు రేపటినుంచి పశువైద్య కళాశాలలో ప్రారంభమవుతుందని శ్రీమతి రుక్మిణీదేవి వెల్లడించారు.

ముఖ్యమైన ప్రాజెక్టుల నిర్మాణంలో జాప్యం

ఎక్కౌంట్సు సంఘం నివేదికలో వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 18: లోపభూయిష్ఠమైన పథకాలు, ప్రాజెక్టులతో సంబంధం ఉన్న ఇరవనులనిర్మాణంలో సమన్వయం లేకపోవటం, అభివృద్ధి నెమ్మదిగా జరగటం. ఈ కారణాలవల్ల ముఖ్యమైన ప్రాజెక్టుల నిర్మాణాన్ని పూర్తిచేయడంలో ఘోరమైన జాప్యం జరుగుతున్నదని, యంత్రాలు వినియోగంలేకుండా పడి ఉంటున్నయని ప్రభుత్వ ఎక్కౌంట్స్ సంఘం వెల్లడిచేసింది.

1961-62 కేటాయింపు పద్దులు (డిపెన్సు సర్వీసులు) పై నివేదికను 1963 ఆడిట్ నివేదికను నేడు లోక్‌సభకు ఈ సంఘం సమర్పించింది. సంఘాధ్యక్షుడు శ్రీ మహావీర్ త్యాగి నివేదికను సభముందు వుంచారు. ఆయుధోత్పత్తి ఫ్యాక్టరీలలో ట్రాక్టర్ల ఉత్పత్తి చాలా తగ్గిపోయిన్నట్టు నివేదిక తెల్పింది. ఒకటన్నబరువు పోయాల నిస్సాన్ ట్రక్కుల ఉత్పత్తి సంతృప్తికరంగాలేదని వెల్లడిచేసింది.

నిర్మాణంలో జాప్యంజరిగిన కొన్ని ప్రాజెక్టులను సంఘం తనినివేదికలో ఉదహరించింది.

తూర్పు ప్రాంతంలో సరిహద్దుల గుర్తింపు

ప్రతినిధులసభ

ఢాక్కా, డిసెంబర్ 19: భారత్, పాకిస్థాన్‌దేశాల సరిహద్దు గుర్తింపు విషయమై, ముఖ్యంగా తూర్పుప్రాంతం విషయమై నేడిక్కడ ఉభయదేశాలవారు సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సమావేశం 3 రోజులు జరుగుతుంది. సమావేశంలో పాల్గొంటున్న భారతబృందానికి సర్వేయర్ జనరల్ బ్రిగేడియర్ సింఘ్‌ఠీర్‌సింగ్, పాక్ బృందానికి శ్రీ ఏ. అపాబ్ నాయకత్వం వహిస్తున్నారు.

ద. ఆఫ్రికా నిష్క్రమణ

ప్రిటోరియా, డిసెం: 18: ప్రపంచ ఆహారసంస్థలో తమ సభ్యత్వాన్ని దక్షిణ ఆఫ్రికా నేడు పూర్తిగా ఉపసంహరించుకుంది. ఈ విషయాన్ని రోమ్‌లోవున్న తమ రాయబారి ద్వారా ఈ ప్రభుత్వం ఆహారసంస్థ డైరెక్టర్ జనరల్‌కు తెలియజేసింది.

తెనాలి స్త్రీలకళాశాలకు శంకుస్థాపన: విరాళాలు

స్త్రీవిద్య ఆవశ్యకత వివరిస్తూ మంత్రి శ్రీ గురుమూర్తి ప్రసంగం

తెనాలి, డిసెంబర్ 18: ఇక్కడకు సమీపంలో అంగలకుదురు రోడ్డు వెంట నెలకొల్పబడనున్న జె. ఎం. జె స్త్రీల కళాశాలకు శ్రీమతి ఫెరిడినాండో డి మాంట్ ఫోర్ ఈ ఉదయం శంకుస్థాపన చేశారు. 10 ఎకరాల స్థలంలో కళాశాల నిర్మాణం జరుగుతుంది.

ఈ సందర్భంలో విజ్ఞ పిక్చర్ పాలెస్‌లో జరిగిన బహిరంగసభకు సాంఘిక పరిపాలనశాఖా మంత్రి శ్రీ ఆలపాటి రామయ్య అధ్యక్షత వహించారు. కళాశాల బాధ్యతలు కిరణ్ ప్యాగారీలకు పెడతారు. అనంతరం శ్రీ గంటి రెడ్డెమ్మ స్వాగతం చెప్పారు. కార్మిక శాఖామంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి సభను ప్రారంభిస్తూ ఇలా అన్నారు. "దేశంయొక్క ఔన్నత్యం, పురోగమనాన్నిబట్టి ఆ దేశస్త్రీ గతులు తెలుసుకోగలగటం సుఖం. ఏ దేశమైనా విద్యావిజ్ఞానాలు విశదపరంగా అభివృద్ధి చెందితేనే సార్థకం కాగలదు. భారత దేశంలో స్వతంత్రం రాకముందు నూటికి 11 మంది మాత్రమే చదువుకున్నవారున్నారు. స్వతంత్రం వచ్చిన తరవాత 100 కి 20 మంది చదువుతున్నట్లు లెఖ్ఖలవలన తెలుస్తున్నది. బరోడా, తిరువాంకూరు పూనా మొదలగు పట్టణాలలో చదువుకున్న వారి సంఖ్య నూటికి 60 మంది వున్నట్లు తెలుస్తున్నది. ఈ విద్యావిధానం విస్తరింపజేయటానికి ప్రయత్నం జరుగుతున్నది.

నూరుకోట్ల రూపాయలు విద్యా వ్యాప్తికై ప్రభుత్వం కేటాయించింది: ఈ నాటికి చదువురాని వారి సంఖ్య హెచ్చుగానున్నది. విద్య లేకపోతే విజ్ఞాన వికాసానికి అవకాశంలేదు. మనదేశంలో ప్రైవేటు సంస్థలు కాలేజీలు, స్త్రీల కళాశాలలు యూనివర్శిటీలున్నవి. కాని యింతటితో తృప్తిపడరాదు. ప్రభుత్వం నిర్బంధ విద్యావిధానం అమలు పరచాలని తలపెట్టింది. దానివలన అందరిని అక్షరస్థులుగా చేయటానికి ప్రయత్నిస్తున్నది. పేదలగువారికి పుస్తకాలు విద్య చేర్పటానికి మధ్యాహ్నభోజన వసతులు కల్పించి ఎన్నోవిధాలుగా ప్రయత్నమును జరుపుతున్నది. 22 లక్షలమంది బీద బాలబాలికలకు విద్యాభ్యాసం చేయించగలుగుతున్నది. వెనుకబడిన జాతులవారికి స్కాలర్‌షిప్పులిచ్చి అనేకవిధాలుగా ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. కేవలం ప్రభుత్వమేగాకుండా మిషన్‌వారు మనదేశంలో విద్య లారోగ్యకోసం ఎంతో ప్రయత్నిస్తున్నారు. ఈ కాలేజీ నిర్మాణానికి శ్రీ ఆలపాటి వెంకటరామయ్య గావించిన కృషిఫలించి వారి సంకల్పం నెరవేరినందుకు సంతోషం; స్త్రీవిద్య చాలాఅవసరం. అక్కరలేదనే వారుగూడా లేకపోలేదు. స్త్రీలు చదువుకున్నందున ప్రతి కుటుంబమునకు లాభమే" తరువాత ఈ కళాశాల నిర్మాణానికి విరాళంగా శ్రీ కొంగర లింగయ్య చౌదరిగారి భార్య శ్రీమతి రామరత్నమ్మ రూ. 10 వేలు శ్రీమతి మునుమూరు నాగేంద్రమ్మ (అంగలకుదురు) 5,000 సభలో సమర్పించారు. అధ్యక్షులు శ్రీ ఆలపాటి వెంకటరామయ్య సభను సమాప్తంచేస్తూ కాలేజీ నిర్మాణానికి తాలూకావాసులందరూ ఇతోధికంగా సహకరించాలన్నారు. శ్రీ కన్నెగంటి రెడ్డెమ్మ కాలేజి నిర్మాణానికి విరాళాలిచ్చిన దాతలపేర్లను చదివి వినిపించారు. వారి అభినందనాలతో సభ ముగిసినది.

ఉదయం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరీ దేవస్థానం కమిటీవారు శ్రీ శివ్వా శ్రీరాములు అధ్యక్షతను శ్రీ ఆలపాటి వెంకటరామయ్య, శ్రీ బి. వి. గురుమూర్తిగార్లకు సన్మానం చేశారు. పూర్ణకుంభంతో స్వస్తివాచకములతో మంత్రులిరువురిని దేవస్థానానికి తోడ్కొనివచ్చారు. శ్రీ గొబరి వెంకయ్యగారు మంత్రులకు సన్మానపత్రాలు సమర్పించారు.

దేవస్థానంవారి కార్యాలయంలో శ్రీ బి. రామమోహనరావు చిత్రపటాన్ని శ్రీ బి. వి. గురుమూర్తి ఆవిష్కరించారు. సభకు స్థానిక బెంచిమేజస్ట్రేటు శ్రీ త్రిపురమల్లు వరప్రసాదం అధ్యక్షతవహించారు. మంత్రులిరువురికి గ్రంథాలయం లక్ష్మీ సన్మానపత్రములు సమర్పించబడినవి. మంత్రులు శ్రీ ఆలపాటి వెంకటరామయ్య, శ్రీ బి. వి. గురుమూర్తి, ఆరోగ్యశాఖామంత్రి శ్రీ శివరామప్రసాద్‌గార్లు గారవార్థం తెనాలి స్వరాజ్యటాకీసులో పాటలు పాడినవనేని లింగారావు విందు ఏర్పాటు చేశారు. (స్వ. వి.)

కర్నూలుజిల్లా, ఆదోనితాలూకా ఇరింగల్ గ్రామంలో సోమవారమురాత్రి అయిదుగురు కలసి ఒక వ్యక్తిని చంపివేట్లు నేడు ఇక్కడికి అందిన వార్తద్వారా తెలుస్తున్నది, చనిపోయిన వారిపేరుమల్లయ్యపోలీసుదర్యాప్తుజరుగుతోంది

డిసెంబరు 21, 1963

డిసెంబరు 2

విజయవాడ	...	
విశాఖపట్టణం	...	విడుదల
రాజమండ్రి	...	విజయ్
కాకినాడ	...	లక్ష్మి
బళ్ళారి	...	ముబారక్
కర్నూలు	...	సాయిబాబా
కడప	...	రాహుల్ టాకీస్
గుంటూరు	...	శ్రీకృష్ణ పిక్చర్

సాధనా వారి
తోబుట్టువులు
డైరెక్షన్: C.V.రంగనాథదాస్ B.A., మ్యూజిక్: C.మోహనదాస్
ఆంధ్రమహాలక్ష్మి • సీడెడి వెంకటేశ్వర • నైజాం రాజశ్రీ
REVATHI
STUDIO Kethan

గాయకునకు సంగీత సాధన, పాటకచ్చేరీలు ఎంత ముఖ్యమో మంచి సంగీతాన్ని వినడంకూడా అంతే ముఖ్యం. దానివల్ల సంగీతానుభవం పెంపొంది, అభిలాష, ఆసక్తి ఎక్కువౌతుంది. నా ఫిలిప్స్ రేడియో నా కత్యంత ప్రాణప్రదమైంది. ఏలనన దాని ద్వారా దృక్పథాలు వేరైన ఎంతోమంది కళాకారుల సంగీతాన్ని వింటూ వారి సంప్రదాయాలను అర్థంచేసుకోగలుగుచున్నాను.

జి.యన్. జయలక్ష్మి కర్ణాటక సంగీతంలో నూత్న బాణీలను ప్రవేశపెట్టడంలో ప్రాధాన్యతగలవారు. గొప్ప విమర్శకులు. జి.యన్.జి. జయలక్ష్మి ప్రత్యేకమైన బాణీలనుపాడుటలో ఆరితేరినవారు.

ఫిలిప్స్ ప్రపంచ ప్రఖ్యాతిబడసింది. ఫిలిప్స్ ఇన్నికొత్త ఆకర్షణలుగల రేడియోలను భారతదేశంలో తయారుచేస్తున్నారు: సాటిలేని 'నోవోసోనిక్' లక్షణాలు — అధునాతన 'లో-లైన్' డిజైన్ — దేశమంతటా ఎక్కడికక్కడ డీలర్లున్నారు — ఫిలిప్స్ ఫ్యాక్టరీలలో ప్రత్యేక శిక్షణ పొందినందున నమ్మకంగా, జాగ్రత్తగా మరమ్మత్తులుచేసి మీకు తోడ్పడుతారు.

PHILIPS

ఫిలిప్స్ నోవోసోనిక్ రేడియో
నాణ్యతలో సాటిలేనివి • ధరలకాలు మారదల్చనవి
JWTPHR1161

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Acting Editor: P. SriRamulu. Phone: Madras 22244 & 21747. Hyderabad 42703.